ఆదివారం 15-1-2023

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 295



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

SIMULTANEOUSLY PRINTED AT MANGALAGIRI | GUNTUR | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


HAPPY BIRTHDAY
జగనన్న సైనికుడు..
మా జోగన్నకు
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY DEAR LEADER
కె. రామకోటేశ్వరరావు (బాల)
కేతనకొండ, ఇబ్రహీంపట్నం, విజయవాడ.
మండలి రామకృష్ణ
మేనేజింగ్ డైరెక్టర్
Evergreens Aveanues Pvt. Ltd.,


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 15 సంచిక: 295

SIMULTANEOUSLY PRINTED AT MANGALAGIRI | GUNTUR | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'నా అక్కలూ..చెల్లెళ్లు... తమ్ముళ్ల కళ్లలో వెలుగులు చూసినపుడే నా నిజమైన పుట్టిన రోజు'



మెరిసిన శ్వేత, షఫాలీ

తొలి అండర్-19 టి20 ప్రపంచకప్‌ను భారత మహిళల జట్టు ఘన విజయంతో మొదలుపెట్టింది. శ్వేత, షఫాలీ వర్మ రాణించడంతో ఏడు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 166/5 పరుగులు చేయగా.. భారత్ 16.3 ఓవర్లలో 170/3 పరుగులు చేసింది.

- వివరాలు 6లో



క్లీన్‌స్వీప్ లక్ష్యంగా..

తిరువనంతపురంలో నేడు భారత్, శ్రీలంక మధ్య మూడో వన్డే జరగనుంది. మరో విజయంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భారత్ భావిస్తుండగా, టి20ల తరహాలో కనీసం ఒక విజయంతోనైనా ముగించి పరువు నిలబెట్టుకోవాలని శ్రీలంక కోరుకుంటోంది.

- వివరాలు 6లో



జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు

భారత ఆర్చరీ సంఘం నిర్వహిస్తున్న ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో ఏపీ అమ్మాయి జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు నెలకొల్పింది.

వివరాలు 6లో ▸



మంచే జరుగుతుంది

పెళ్లాయ్యాక తొలి పండుగ జరుపుకుంటున్న సినీ నటి హన్సిక.. సంక్రాంతి సంబరాల గురించి చెప్పిన విశేషాలు..

వివరాలు 6లో ▸



నాదల్, జొకోవిచ్‌లపైనే దృష్టి

23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బరిలోకి దిగుతున్న నాదల్‌తో పాటు జొకోవిచ్‌పై అందరి దృష్టి నెలకొంది.

వివరాలు 6లో ▸



సాకేత్ జోడీకి టైటిల్

సాకేత్ మైనేని(ఏపీ), యూకీ బాంబ్రి(ఢిల్లీ) జోడీ బ్యాంకాక్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీలో విజేతగా నిలిచారు.

వివరాలు 6లో ▸

దేశానికే తలమానికం

ప్రభుత్వాస్పత్రుల్లో మానవ వనరుల అందుబాటులో మనమే టాప్

- వైద్యులు, ఇతర సిబ్బంది కొరతకు తావులేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- 2019 నుంచి ఇప్పటివరకూ 47,191 పోస్టుల భర్తీ
- దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో 61 శాతం స్పెషలిస్ట్ వైద్యుల కొరత
- అదే మన రాష్ట్రంలో కేవలం 5.4 శాతం మేర మాత్రమే
- ఈ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- దేశవ్యాప్తంగా గైనకాలజిస్టుల కొరత 50 శాతం ఉంటే.. ఏపీలో కేవలం 1.4 శాతమే



హైదరాబాద్‌లోని నిమ్స్ తరహాలో ఉత్తరాంధ్ర ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)కు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. 450 పడకల సామర్థ్యం ఉన్న ఈ ఆస్పత్రికి గత టీడీపీ సర్కారు ఒక్క శాశ్వత పోస్టును కూడా కేటాయించలేదు. దీంతో విమ్స్‌ను మానవ వనరుల లేమి తీవ్రంగా వేధించింది. ప్రజారోగ్యంపట్ల చిత్తశుద్ధి కలిగిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక 653 వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పోస్టులను ప్రత్యేకంగా విమ్స్‌కు కేటాయించింది. ఇందులో ప్రస్తుతం 33 మంది వైద్యులు, 189 స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది 52, మినిస్టీరియల్ స్టాఫ్ 86, ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓ, థియేటర్ అసిస్టెంట్‌లు, ఇతర సిబ్బంది 200 మంది కలిపి 560 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయి.

సాక్షి, అమరావతి: విమ్స్ తరహాలోనే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది లెక్క ఎక్కువైనా పర్లేదు.. తక్కువ కాకుండా ఉండేలా అన్నట్లు సీఎం జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆస్పత్రుల్లో మానవ వనరుల అందుబాటు విషయంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. సాధారణంగా ప్రభుత్వాస్పత్రులను వేధించే ప్రధాన సమస్య మానవ వనరుల కొరత. ఈ సమస్యకు చెక్‌పెట్టేలా 2019 నుంచి ఇప్పటివరకూ వైద్యశాఖలో ఏకంగా 47,191 పోస్టుల భర్తీని చేపట్టారు. అంతేకాక.. వైద్యశాఖలో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఏడాది పొడవునా నియామకాలు చేపట్టడానికి అవకాశం కల్పించారు.

స్పెషాలిటీ వైద్యుల అందుబాటు 94.6 శాతం

నిజానికి.. దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. అయితే..

- మన రాష్ట్రంలో 94.6 శాతం మేర స్పెషాలిటీ వైద్యులు ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులో ఉన్నారు. కేవలం 5.4 శాతం పోస్టులు మాత్రమే

మిగతా 2వ పేజీలో ▶



173 రకాలతో విందు భోజనం

హైదరాబాద్ అల్లుడికి భీమవరం మామ అతిథి మర్యాద

సాక్షి, భీమవరం: గోదావరి జిల్లాలంటేనే వెటకారానికి, మమకారానికి పెట్టింది పేరు. గోదావరి వాసుల అతిథి మర్యాదలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన వ్యాపారవేత్త తటవర్తి నాగభద్రిలక్ష్మీనారాయణ(బద్రి)–సంధ్య దంపతులు తమ అల్లుడు చవల పృథ్వీగుప్తకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 173 రకాల వంటలతో శనివారం విందు భోజనం పెట్టి అబ్బుర పరిచారు. సేమ్యాదద్దోజనం, పెసర పునుకుల పలావు, కొబ్బరి పలావు, పెసర వడలు, తమలపాకు బజ్జీ, వంకాయ బజ్జీ, స్వీట్స్‌లో శనగపప్పు బూరెలు, పాకం గారెలు, ఎర్రగుమ్మడి హల్వా, ఆకు పకోడీ, సగ్గుబియ్యం వడలు వంటి రకాలతో పాటు వివిధ పండ్లు, పొడులు, అప్పడాలు, వడియాలు, బిర్యానీలు, పచ్చళ్లు, వేపుళ్లు, పప్పు కూరలు, ఆకు కూరలతో పాటు పలు రకాల ఐస్‌క్రీమ్స్ వడ్డించగా, వీటిలో ఎక్కువ శాతం ఇంటిలోనే తయారు చేయించడం విశేషం.



ఉత్సాహంగా జల్లికట్టు

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని అనుప్పల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నిర్వహించిన జల్లికట్టు పోటీలు ఉత్సాహంగా సాగాయి. కోడె గిత్తల కొమ్ములకు కట్టిన బహుమతులను సొంతం చేసుకోవడానికి యువకులు పోటీ పడ్డారు.

\- రామచంద్రాపురం(తిరుపతి జిల్లా)

ఏపీ సీయూలో అడ్మిషన్లకు నోటిఫికేషన్

అనంతపురం: సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీ (ఏపీ సీయూ) 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించి సర్టిఫికెట్, డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంగ్లిష్ కమ్యూనికేషన్‌లో సర్టిఫికెట్ కోర్సు (50 సీట్లు), డిప్లొమో కోర్సు (50 సీట్లు), మొబైల్ జర్నలిజంలో సర్టిఫికెట్ కోర్సు (50 సీట్లు), డిజిటల్ జర్నలిజంలో డిప్లొమో కోర్సు (50 సీట్లు) అందుబాటులో ఉన్నాయని వీసీ ప్రొఫెసర్ ఎస్.ఎం.కోరి తెలిపారు. సర్టిఫికెట్ కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు, డిప్లొమో కోర్సు కాల వ్యవధి ఏడాది ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజం కోర్సులో అడ్మిషన్ పొందడానికి ప్రెస్, మీడియా వర్కింగ్ ప్రొఫెషనల్స్ మాత్రమే అర్హులని, ఇప్పటికే సెంట్రల్ వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు సర్టిఫికెట్, డిప్లొమో కోర్సులను అదనంగా ఏకకాలంలో అభ్యసించవచ్చునని తెలిపారు. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులకు 50 శాతం ఫీజు మినహాయింపు ఉంటుందని, మొబైల్ జర్నలిజం సర్టిఫికెట్ కోర్సుకు రూ.15 వేలు, డిజిటల్ జర్నలిజం డిప్లొమో కోర్సు ఫీజు రూ.30 వేలుగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. జనవరి నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, పూర్తి వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు.

జేఎన్‌టీయూ(ఏ)కి ఈఏపీసెట్ నిర్వహణ

అనంతపురం: రాష్ట్రంలో ఏపీ ఈఏపీసెట్(ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)–2023 నిర్వహణ బాధ్యతలు వరుసగా రెండోసారి జేఎన్‌టీయూ(ఏ)కే దక్కాయి. ఈఏపీసెట్ రాష్ట్ర కన్వీనర్ బాధ్యతలను ప్రొఫెసర్ బి.శోభాబిందుకు అప్పగించారు. సెట్ చైర్మన్‌గా జేఎన్‌టీయూ(ఏ) వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన వ్యవహరించనున్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన శోభాబిందు తొలి మహిళా కన్వీనర్‌గా గుర్తింపు దక్కించుకున్నారు. ఈఏపీసెట్‌కు గతేడాది 3,01,000 దరఖాస్తులు వచ్చాయి. ఈ ఏడాది దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఇక ఎంసీఏ, ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఐసెట్–2023 నిర్వహణ బాధ్యతలు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి దక్కాయి. తొలిసారి ఎస్కేయూకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఐసెట్ చైర్మన్‌గా ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి వ్యవహరించనున్నారు. ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ పి.మురళీకృష్ణను నియమించారు.





అరిటాకంత ఆనందం!

సాధారణంగా ఒక అరిటాకులో ఒకరు భోజనం చేస్తారు. మరీ పెద్ద ఆకు అయితే ఇద్దరు తింటారు. ఈ ఫొటోలో కనిపిస్తున్నవారు మాత్రం ఒక్కొక్క ఆకులో ముగ్గురు చొప్పున పది అరిటాకుల్లో సామూహికంగా భోజనం చేశారు. అన్నమయ్య జిల్లా చిట్వేలిలో డాక్టర్ దొండ్లవాగు చంద్రశేఖర్ కుటుంబానికి చెందిన 35 మంది పండుగ సందర్భంగా శనివారం కలుసుకున్నారు. దీన్ని మరపురాని కలయికగా మార్చుకోవాలని భావించారు. వెంటనే అరటితోటలో ఏపుగా పెరిగిన అరిటాకులను తీసుకొచ్చారు. పండుగ భోజనం వడ్డించుకున్నారు. ఆనందాలు పంచుకుంటూ ఆహ్లాదంగా సహపంక్తి భోజనాలు చేశారు.

కుప్పంలోనూ టీడీపీ జెండా

పీకేయడం ఖాయం



- ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే జీవోను కాలుస్తారా?
- ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?
- 2019 నుంచే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి
- సంక్షేమం, అభివృద్ధిని చూసి బాబు ఓర్వలేకుండా ఉన్నారు
- టీడీపీ గూండాలు గొడవలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా?
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజం

- వివరాలు 2లో

మండలానికో డీసీసీబీ శాఖ

- మూడేళ్లలో 30 కొత్త బ్రాంచ్‌లు
- కొత్తగా మరో 160 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు
- 12 బ్రాంచ్‌లకు అనుమతులు
- ఉగాది కల్లా కనీసం వంద మండలాల్లో కొత్త బ్రాంచ్‌లు
- సహకార బ్యాంకుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం



సాక్షి, అమరావతి: గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సహకార బ్యాంకింగ్ రంగంలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్న ఏపీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) సేవలను మరింత విస్తరిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మారుమూల గ్రామాల ప్రజల ఆర్థిక స్థితిగతులను కూడా మెరుగుపరిచే లక్ష్యంతో మండలానికో సహకార బ్యాంకు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది. గత మూడేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 30 బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారు. 332 మండలాల్లో బ్రాంచ్‌ల్లేవని గుర్తించారు. ఈ మండలాల్లోనూ బ్రాంచ్‌ల ఏర్పాటుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)ల నుంచి ఆప్కాబ్

మిగతా 2వ పేజీలో ▶

విశాఖలో.. భద్రతకు భరోసా

- మహిళ, బాలలు, రోడ్, సైబర్ సేఫ్టీపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి
- సీసీటీవీ, సైబర్ ల్యాబ్ వంటి ఆధునిక రక్షణ వసతులు ఏర్పాటు
- విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) ఏర్పాటుకు సీపీ శ్రీకాంత్ చొరవ

2లో



సౌండ్ లేకుండా.. సరికొత్తగా

- పవన విద్యుత్ ఉత్పత్తికి కొత్త మార్గం
- తెరపైకి 'రూఫ్‌టాప్ విండ్ టెక్నాలజీ'
- సోలార్ ప్యానల్స్ కంటే 50 శాతం ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి
- ఇంటిపై కదిలే యంత్రాలు ఉండవ్.
- శబ్ద కాలుష్యానికి ఆస్కారం లేకుండానే 'విద్యుత్'
- తక్కువ ఖర్చుతో సులభంగా ఏర్పాటు చేసుకోవచ్చు



సాక్షి, అమరావతి: విద్యుత్ ఉత్పత్తికి కాదేదీ అనర్హం అంటున్నారు శాస్త్రవేత్తలు. ఇప్పటికే రకరకాల మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తి చేసిన శాస్త్రవేత్తలు.. తాజాగా 'రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ'ని కనుగొన్నారు. ఈ కొత్త టెక్నాలజీతో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి రంగం కొత్తపుంతలు తొక్కనుంది. శిలాజ ఇంధనాల వినియోగం లేని భవిష్యత్ కోసం, కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడటం కోసం ఈ సరికొత్త సాంకేతికత సహాయపడుతుందని శాస్త్రవేత్తలు, నిపుణులు చెబుతున్నారు. అనేక ఏళ్లుగా బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో 2070 నాటికి మన దేశంలో కర్బన ఉద్గారాల తీవ్రతను జీరో స్థాయికి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందుకోసం బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి రంగాల స్థానంలో పవన, సౌర వంటి పునరుత్పాదక వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాయి. దానికి తగ్గట్టే సోలార్ ప్యానళ్ల ధరలో స్థిరమైన తగ్గుదల వల్ల.. రూఫ్‌టాప్ సోలార్ పవర్ ఇన్‌స్టలేషన్‌లు పెరిగాయి. కానీ సూర్యుడు రోజులో కొంత సమయం తప్ప కనిపించడు. సూర్య ప్రకాశ సమయంలో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను నిల్వ చేయాలంటే బ్యాటరీలకు చాలా ఖర్చు చేయాలి. కొన్ని భవనాలపై ఎండ సరిగ్గా పడదు. వాటిపై సోలార్ రూఫ్ టాప్ పెట్టలేరు. ఇలాంటి పరిస్థితుల వల్ల సౌరశక్తితో నడిచే భవనాలు.. రాత్రి వేళ గ్రిడ్ నుంచి విద్యుత్‌ను తీసుకుంటున్నాయి. ఫలితంగా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని కొనసాగించాల్సి వస్తోంది. భవిష్యత్‌లో ఈ సమస్యకు 'రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ' సాంకేతికత పరిష్కారం చూపించనుంది. యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్ స్పిన్ ఆఫ్ ఏరోమైన్ టెక్నాలజీస్.. రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది.

తక్కువ ఖర్చు.. తక్కువ స్థలంలో



ఇది పవన విద్యుత్‌కు సంబంధించిన సంప్రదాయ టర్బైన్ లాగా ఉండదు. ఇది ఎయిర్‌ఫాయిల్‌లతో చుట్టిన ట్యాంక్ లాంటి సిలిండర్‌లా ఉంటుంది. గాలి ఆ ఎయిర్ ఫాయిల్‌లను తాకినప్పుడు.. సిలిండర్ కింద అంతర్గత ప్రొపెల్లర్ ద్వారా భవనాన్ని తాకిన గాలిని పీల్చుకునే ప్రతికూల పీడనాన్ని సృష్టించడం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. సాధారణ టర్బైన్ కంటే చిన్నగా ఉండే ఈ విండ్ టర్బైన్ గంటకు 5 మైళ్ల కంటే తక్కువ గాలి వేగంతో పనిచేస్తుంది. ఈ టర్బైన్‌లు రాత్రిపూటే కాదు ఆకాశం మేఘావృతమైన పరిస్థితుల్లో కూడా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. నివాస భవనాల పైకప్పులపై చిన్న టర్బైన్లు, మైదానాలు, కొండలు, సముద్రాలపై పెద్ద టర్బైన్లు ఏర్పాటు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చు. ఇవి సౌర విద్యుత్ కంటే 50 శాతం ఎక్కువ శక్తిని అందిస్తాయి. అలాగే వీటి ఏర్పాటుకు సోలార్ ప్యానళ్లు తీసుకునే పైకప్పు స్థలంలో కేవలం 10 శాతం స్థలం చాలు. శబ్ద కాలుష్యం కూడా ఉండదు. దాదాపు నిశ్శబ్దంగానే పనిచేస్తాయి. సోలార్ రూఫ్ టాప్ కంటే తక్కువ ఖర్చులోనే దీనిని ఏర్పాటు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ఏడాదిలోనే ఈ కొత్త విద్యుత్ సాంకేతికతను మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. అందుకు అనుగుణంగా పలు దేశాల్లో పరికరాల ఉత్పత్తి కూడా జరుగుతోంది.



సైకత శిల్పం.. పల్లె పడుచు రూపం



సనత్‌కుమార్

చిల్లకూరు(తిరుపతి జిల్లా): తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలోని ఏరూరు గ్రామానికి చెందిన సైకత శిల్పకారుడు మంచాల సనత్‌కుమార్ తీగపాళెం సమీపంలోని సముద్ర తీరాన శనివారం పల్లె పడుచు సైకత శిల్పం రూపొందించాడు. సంక్రాంతి వేళ ఓ యువతి ఇంటి ముంగిట రంగవల్లులను తీర్చిదిద్దుతున్నట్లుగా ఉన్న శిల్పం అందర్నీ ఆకట్టుకుంటుంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

మండలానికో డీసీసీబీ శాఖ

▶ మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదనలు కోరింది. ఉగాదిలోగా కనీసం వంద మండలాల్లో కొత్త బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

మూడంచెల పద్ధతిలో ఏర్పాటైన ఆప్కాబ్‌కు రాష్ట్రంలో సొంతంగా 18 జిల్లా బ్రాంచ్‌లున్నాయి. ఆప్కాబ్‌కు అనుబంధంగా 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు చెందిన 418 శాఖల ద్వారా సేవలందిస్తోంది. డీసీసీబీల పరిధిలో 1997 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు (పీఏసీఎస్) ఉన్నాయి. ఆప్కాబ్ పరిధిలో కొత్తగా ఆరు శాఖల ఏర్పాటు చేయనున్నారు. కొత్త బ్రాంచ్‌ల ప్రతిపాదనల కోసం ఆప్కాబ్ రాసిన లేఖకు స్పందించిన డీసీసీబీలు ఇప్పటివరకు 154 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు పంపాయి. అత్యధికంగా వైఎస్సార్ డీసీసీబీ పరిధిలో 34, గుంటూరులో 25, ప్రకాశంలో 20, ఏలూరులో 19, విజయనగరంలో 16, నెల్లూరులో 14, విశాఖపట్నంలో 13, చిత్తూరులో 10, కర్నూలులో 3 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు వచ్చాయి. ఆప్కాబ్ శాఖలతో కలిపి మొత్తం 160 శాఖల ప్రతిపాదనలు అధికారులు నాబార్డుకు పంపారు. నాబార్డు నుంచి ఆర్బీఐకి పంపుతున్నారు. ఆర్బీఐ అనుమతించి లభించిన వెంటనే శాఖల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారు. ఆప్కాబ్ ఏర్పాటు చేసే 6 శాఖలకు, విజయనగరం డీసీసీబీ పరిధిలో ఏర్పాటు చేసే 6 శాఖలకు ఆర్‌బీఐ నుంచి అనుమతులు వచ్చాయి. సంక్రాంతి తర్వాత వీటిని ఏర్పాటు చేయనున్నారు. మిగతా 148 ప్రతిపాదనల్లో 128 నాబార్డు వద్ద, 20 ఆర్‌బీఐ పరిశీలనలో ఉన్నాయి.

ఆర్‌బీఐ అనుమతి తప్పనిసరి

ఇప్పటివరకు కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటుకు వార్షిక ప్లాన్, బ్రాంచ్ వయబిలిటీ రిపోర్టులతో డీసీసీబీ పాలక వర్గం సిఫార్సుతో ఆప్కాబ్‌కు పంపాలి. అక్కడి నుంచి నాబార్డుకు, ఆపై కమిషనర్ ఫర్ కోఆపరేటివ్ అండ్ రిజిస్ట్రార్ ఫర్ కోఆపరేటివ్ సొసైటీ (సీసీ అండ్ ఆర్‌సీ)కి పంపిస్తారు. సీసీ అండ్ ఆర్‌సీ అనుమతిస్తే కొత్త బ్రాంచ్‌లు ఏర్పడినట్టే. ఇటీవల బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్టు (బీఆర్)లో తెచ్చిన సవరణ ప్రకారం ప్రభుత్వ, సహకార బ్యాంకుల కొత్త శాఖలకు విధిగా ఆర్‌బీఐ అనుమతి తీసుకోవాలి.

బ్యాంక్ లేని మండలం ఉండదు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలానికో బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 30 బ్రాంచ్‌లు ఏర్పాటు చేశాం. 160 మండలాల్లో కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. 12 బ్రాంచ్‌లకు అనుమతులొచ్చాయి. మిగిలిన మండలాల్లో కూడా అనుమతులు రాగానే బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తాం. వచ్చే రెండేళ్లలో బ్రాంచ్ లేని మండలం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన.

– వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాఖలో.. భద్రతకు భరోసా

దొండపర్తి (విశాఖ దక్షిణ): నేర నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా విశాఖను సురక్షిత నగరంగా తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం నగర పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. ప్రత్యేకంగా సొసైటీ ఫర్ విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్(వీసీఎస్‌సీ) ఏర్పాటుకు నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ సంసిద్ధులయ్యారు. ఇందుకోసం పరిశ్రమలు, ఐటీ, హెల్త్‌కేర్, ఫార్మా, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వంటి పలు రంగాలకు చెందిన ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రశాంత విశాఖకు చేపట్టాల్సిన చర్యలపై చర్చిస్తున్నారు.

కాస్మోపాలిటన్ సిటీగా..

విశాఖ పారిశ్రామిక, ఐటీ, పర్యాటక ఇలా అన్ని రంగాల్లో విశేషాభివృద్ధి దిశగా పయనిస్తోంది. దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున పరిశ్రమలు నగరానికి తరలివస్తున్నాయి. అలాగే విశాఖ అందాలను తిలకించేందుకు విదేశీ పర్యాటకులు సైతం ఆసక్తి చూపిస్తున్నారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న విశాఖ కాస్మోపాలిటన్ సిటీగా రూపాంతరం చెందుతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుపొందిన విశాఖను ప్రశాంత నగరంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.

కొత్తగా వీసీఎస్‌సీ ఏర్పాటుకు చర్యలు

నగరంలో నేర నియంత్రణ కోసం ఇప్పటికే ప్రధాన జంక్షన్లు, ప్రాంతాల్లోనే కాకుండా కాలనీల్లోనూ పోలీస్ శాఖతో పాటు జీవీఎంసీ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాయి. అయితే నగర పరిధి విస్తరిస్తుండడం, కొత్తగా పరిశ్రమలు ఏర్పాటవుతుండడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖకు వస్తుండడంతో మరింత భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పోలీస్ శాఖ గుర్తించింది. దీనికి అనుగుణంగా నిఘా వ్యవస్థను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించింది. దీనికి పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, ప్రజల నుంచి సహాయ సహకారాలు అవసరమన్న విషయాన్ని అన్ని వర్గాల వారికి అవగాహన కలిగిస్తున్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రత, రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీ, క్రైం మానిటరింగ్ వంటి రక్షణ చర్యలను మరింత పకడ్బందీగా అమలయ్యే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ నిర్ణయించారు. ఇందుకోసం సీసీటీవీ, సైబర్ ల్యాబ్ వంటి సాంకేతికతను పెంపొందించేందుకు సొసైటీ ఫర్ విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

సాంకేతికతతో నేరాలకు అడ్డుకట్ట



అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపట్టాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. సొసైటీ ఫర్ విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి.. అందులో అందరి భాగస్వామ్యం అవసరమన్న విషయాన్ని తెలియజేస్తున్నాం.

–సీహెచ్.శ్రీకాంత్, విశాఖ పోలీస్ కమిషనర్

దేవుడు ఎవర్నీ బాధ పెట్టడు

- టీటీడీ ఈఓ ధర్మారెడ్డి తనయుడి సంస్మరణ సభలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



ప్రసంగిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

తిరుచానూరు (తిరుపతి జిల్లా) :దేవుడు ఎవరినీ బాధపెట్టడని, అందరినీ కాపాడేందుకే అవతరించాడని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి సంస్మరణ సభ శనివారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరైనా తప్పులుచేస్తే భగవంతుడు శిక్షించడని, ఏదో ఒక రూపంలో సరిచేసేలా చెప్తాడన్నారు. ధర్మారెడ్డి కుమారుడు కర్మఫలం పూర్తిచేసుకుని వెళ్లాడు తప్ప ఆయన తండ్రిచేసిన తప్పులకు దేవుడు వేసిన శిక్ష అనడం మూర్ఖత్వమన్నారు. పుత్రశోకంతో బాధపడుతున్న ధర్మారెడ్డి దంపతులకు ప్రతిఒక్కరూ బాసటగా నిలవాలని ఆకాంక్షించారు. పుత్ర శోకం నుంచి తేరుకోక ముందే స్వామి చెంతకు వచ్చి భక్తులకు సేవచేయడం ధర్మారెడ్డి ఆత్మస్థైర్యానికి నిదర్శమని చెవిరెడ్డి అన్నారు.

అభాండాలు కలచివేశాయి

కర్మఫలంతో తన బిడ్డ చనిపోతే స్వామి సన్నిధిలో తప్పులు చేసినందుకు దేవుడు శిక్షవేశాడని తనపై అభాండాలు వేయడం మనస్సును కలచి వేసిందని ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. శ్రీవారి ఆలయం నుంచి పరకామణి బయటకు మార్చాననీ, శ్రీవారికి తిరుప్పావై సేవను రద్దుచేశాననీ, తన స్వగ్రామంలో శిథిలమైన నాగులకట్ట, వేణుగోపాలస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కోసం విగ్రహాలను తొలగించడంవల్ల దేవుడిలా శిక్షించారని ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఇవన్నీ ఆగమ పండితుల సలహా, పాలక మండలి ఆమోదాలతో భక్తుల సౌకర్యార్థం చేసినవే అని ఆయన స్పష్టంచేశారు. సంస్మరణ సభ సందర్భంగా పలువురు టీటీడీ ఉద్యోగులు రక్తదానం చేశారు.

దేశానికే తలమానికం

▶ మొదటి పేజీ తరువాయి

ఖాళీగా ఉండగా భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

- ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా స్పెషలిస్ట్ వైద్యులను ఓసారి పరిశీలిస్తే.. ప్రభుత్వాస్పత్రుల్లో 39 శాతం మేర మాత్రమే ఉంటోంది. 61 శాతం మేర స్పెషలిస్ట్ వైద్య పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి.
- అదే విధంగా గైనకాలజీ పోస్టులు దేశవ్యాప్తంగా 50 శాతం మేర ఖాళీగా ఉండగా మన రాష్ట్రంలో కేవలం 1.4 శాతం మేర మాత్రమే కొరత ఉంది.
- ఇక స్టాఫ్ నర్సులు దేశవ్యాప్తంగా 27 శాతం మేర కొరత ఉంటే, మన దగ్గర ఏమాత్రం కొరతలేదు.

డీఎంఈలో 12, ఏపీవీవీపీలో 9

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), ఆంధ్రప్రదేశ్ వైద్య విజ్ఞాన పరిషత్ (ఏపీవీవీపీ) ఆస్పత్రుల్లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య పోస్టుల భర్తీకి 2019 నుంచి ఇప్పటికి వరుసగా నోటిఫికేషన్లు జారీచేశారు. డీఎంఈలో 12 నోటిఫికేషన్ల ద్వారా 1,445 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేశారు. అదేవిధంగా ఏపీవీవీపీ పరిధిలో 9 నోటిఫికేషన్ల ద్వారా 1,471 వైద్య పోస్టులను నింపారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి ముందు 1,250కు పైగా వైద్య పోస్టులు ఒక్క ఏపీవీవీపీ ఆస్పత్రుల్లోనే ఖాళీగా ఉన్నాయి. వీటికి స్టాఫ్ నర్సు, పారామెడికల్, ఇతర సిబ్బంది పోస్టులు అదనం. ఇలాంటి పరిస్థితుల్లో తొమ్మిది నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా 277 గైనిక్, 234 మత్తు, 146



పీడియాట్రిషియన్, 168 మంది జనరల్ సర్జన్, 55 ఆర్థో, 78 ఆప్తమాలజీ వంటి స్పెషాలిటీల్లో, మిగిలిన పోస్టులు ఇతర స్పెషాలిటీల్లో భర్తీచేశారు.

స్పెషలిస్టుల కోసం ప్రత్యేక చర్యలు..

ఇక గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో పనిచేయడానికి స్పెషాలిటీ వైద్యులు ముందుకు రాకపోతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.రెండు లక్షలు, గిరిజన ప్రాంతాల్లో రూ.2.5 లక్షల చొప్పున వేతనాలిచ్చి వైద్యుల నియామకం చేపట్టింది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వైద్యులు ముందుకు రాకపోతుండటంతో ఈ వేతనాలతో పాటు, అదనంగా అలవెన్స్‌లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో 68 మంది వైద్యులు తమకు ఎంత వేతనం కావాలో తెలియజేస్తూ బిడ్డింగ్‌లు దాఖలు చేశారు. వీటిని పరిశీలించి సంక్రాంతి అనంతరం అధికారులు ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

చాలా ఏళ్ల తర్వాత..

ప్రభుత్వం చూపిన చొరవతో గత కొన్నేళ్లుగా స్పెషలిస్ట్ వైద్యులు లేని మారుమూల, గిరిజన ఆస్పత్రుల్లో ప్రస్తుతం స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వచ్చారు. ఏఎస్‌ఆర్ జిల్లా చింతూరు ప్రభుత్వాస్పత్రికి 2015 తర్వాత మొదటిసారి ఈ ప్రభుత్వంలో గైనిక్, అనస్తీషియా వైద్యులు అందుబాటులోకి వచ్చారు. ఇదే జిల్లాల్లోని కూనవరం ఆస్పత్రిలో కూడా జనరల్ సర్జన్ వైద్యుడిని నియమించారు. ఈ రెండు ఆస్పత్రుల్లో పనిచేయడానికి ఇద్దరు పీడియాట్రిషియన్ వైద్యులు బిడ్డింగ్ వేశారు. వచ్చే వారంలో వీరి నియామకం ఖరారయ్యే అవకాశం ఉంది.

వీలైనంత త్వరగా మిగిలిన పోస్టుల భర్తీ

సీఎం జగన్ ఆదేశాల మేరకు ఆస్పత్రుల్లో అన్ని పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మెజారిటీ శాతం పోస్టులు భర్తీచేసేశాం. స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల అందుబాటు గతంతో పోలిస్తే చాలా పెరిగింది. మానవ వనరులు పుష్కలంగా ఉండటంతో ఓపీ, ఐపీ, సర్జరీలు పెరిగాయి.


– డాక్టర్ వినోద్‌కుమార్, కమిషనర్ ఏపీవీవీపీ, డీఎంఈ

కుప్పంలోనూ టీడీపీ జెండా పీకేయడం ఖాయం

సదుం (చిత్తూరు జిల్లా): వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో కూడా టీడీపీ జెండా పీకేయటం ఖాయమని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. సంక్రాంతి పండుగ నాడు కూడా చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గోదావరి పుష్కరాల్లో షూటింగ్ కోసం 29 మందిని, మొన్న కందుకూరులో 8 మందిని, గుంటూరులో ముగ్గురిని పొట్టన పెట్టుకొని మళ్లీ వారిపైనే బాబు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్ల మీద, ఇరుకు సందుల్లో సభలు పెట్టి జనాన్ని చంపుతుంటే.. జీవో నంబర్ 1ను తెచ్చామని, ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండే జీవోను భోగి మంటల్లో కాలుస్తారా..? ప్రజల ప్రాణాలంటే మీకు లెక్కలేదా అంటూ ధ్వజమెత్తారు. కాల్చాల్సింది జీవోని కాదని, బాబు బుద్ధిని అని చెప్పారు. శనివారం సదుం మండలం యర్రాతివారిపల్లెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు క్యారెక్టర్ లేని వ్యక్తి అని ధ్వజమెత్తారు. గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి పైన, ఇప్పుడు జగన్‌మోహన్ రెడ్డి పైన, మంత్రుల పైన ఏడుస్తున్నారని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఎప్పుడూ మెజార్టీ సాధించలేకపోవడం, అధికారం పోయిందనే బాబు ఏడుపుకి కారణమన్నారు. 2024 తర్వాత రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని చంద్రబాబు అంటున్నారని, ఆయనకు అల్జీమర్స్ వ్యాధి ఎక్కువ అవ్వడం వల్ల మధ్యలో 2019 సంగతి మర్చిపోయారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ సీఎం అయినప్పటి నుంచే రాష్ట్రానికి మంచి రోజులు మొదలయ్యాయని, చంద్రబాబు పీడ రాష్ట్రానికి వదిలిందని తెలిపారు. దేశచరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని స్పష్టం చేశారు. వాటిని చూసి చంద్రబాబు ఓర్వలేకుండా ఉన్నారని చెప్పారు. పుంగనూరులో టీడీపీ రౌడీలు, గూండాలు గొడవలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా, కేసులు పెట్టకూడదా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో తమ మీద అక్రమంగా కేసులు పెట్టి, ఎంపీ మిథున్ రెడ్డిని జైలులో కూడా పెట్టించారని, పుంగనూరులో అభివృద్ధిని అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. అప్పుడు కూడా బాబు ఏడవాల్సిందేనని అన్నారు. హత్యా రాజకీయాలు మొదలు పెట్టింది చంద్రబాబేనని గుర్తుచేశారు. కాపు నాయకుడు వంగవీటి మోహన్ రంగాని, పింగళి దశరథరామ్‌ని హత్య చేయించింది ఎవరు అని బాబును ప్రశ్నించారు.

సాక్షి గుంటూరు

ఆదివారం । 15 । జనవరి । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 1216 క్యూసెక్కులు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 900 క్యూసెక్కులు విడుదల చేశారు.



వైభవంగా గోదాదేవి కల్యాణం

వేదాద్రి(జగ్గయ్యపేట): వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణం వైభవంగా జరిపించారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా శనివారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించ లేదు.

న్యూస్‌రీల్

గుంటూరు ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్‌గా చైతన్య మురళి



నెహ్రూనగర్ (గుంటూరు తూర్పు): గుంటూరు ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్‌గా (ఇన్‌చార్జ్) డాక్టర్ వై.చైతన్య మురళి నియమితులయ్యారు. ఇప్పటి వరకూ పని చేసిన బి.అరుణ్‌రావు జాయింట్ కమిషనర్‌గా పదోన్నతిపై సెబ్ మంగళగిరి కార్యాలయానికి బదిలీ అయిన నేపథ్యంలో ఆయన స్థానంలో కాకినాడ జోన్ డెప్యూటీ కమిషనర్‌గా ఉన్న మురళీని నియమిస్తూ ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు.

తాత్కాలికంగా 'పోలీసు స్పందన' రద్దు

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): గుంటూరు నగరంపాలెంలోని జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని స్పందన హాల్‌లో ఈనెల 16 సోమవారం జరగాల్సిన స్పందన (గ్రీవెన్స్)ను కనుమ పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు గమనించాలని ఆయన పేర్కొన్నారు.

అమరేశ్వరుడికి 'భోగి' సేవ



అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అమరావతిలో వేంచేసియున్న శ్రీబాలచాముండికా సమేత అమరేశ్వరుని సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా భోగి పండుగ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి వారికి ఉదయాన్నే మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయంలో సంక్రాంతి పండుగ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. గ్రామోత్సవంలో స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామస్తులు దర్శించుకుని హారతులిచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానాచార్యులు కౌశిక చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ ఈ పండుగతో పాడిపంటలతో పాటు ఆధ్యాత్మిక సాంప్రదాయాలను కూడా ఆచరించటం విశేషమన్నారు. సంక్రాంతి నుంచిఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని ఉత్తరాయణ పుణ్యకాలంలో సర్వేశ్వరుని అనుగ్రహం పొందడానికి అనువైన కాలంగా పురాణాలు చెబుతున్నాయన్నారు. సంక్రాంతి ఉత్సవాలలో తొలిరోజున స్వామి వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించారు.

ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): సంక్రాంతి పర్వదినాల్లో భాగంగా శనివారం భోగి సందర్భంగా వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రోచ్ఛారణలు, మేళతాళాల నడుమ సంప్రదాయబద్ధంగా గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులతో భోగి మంటలను శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దర్బముళ్ల భ్రమరాంబ వెలిగించారు. అనంతరం భోగి మంటలకు నమస్కరిస్తూ దాని చుట్టూ ప్రదక్షిణలు చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహామండపం ఏడవ అంతస్తు పెద్ద రాజగోపురం ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును ఆలయ ఈఓ భ్రమరాంబ ప్రారంభించారు. సాయంత్రం పెద్ద రాజగోపురం ఎదురుగా ఉన్న ప్రదేశంలో చిన్న పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పి.సుధారాణి, పి.చంద్రశేఖర్, ఎస్.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ అమ్మవారు, స్వామివారి కృపాకటాక్షాలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

విద్యుత్ కాంతులీనుతున్న శుభాకాంక్షల పర్వం



గుంటూరులో భోగిమంటలు వేసి ఆనందిస్తున్న నగరవాసులు





గుంటూరులో జరిగిన సంబరాల్లో డప్పు వాయిస్తున్న ఎంపీ అయోధ్య రామిరెడ్డి, పక్కన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరి, మేయర్ కావటి, చంద్రగిరి ఏసురత్నం, కమిషనర్ కీర్తి చేకూరి తదితరులు

ఊరూరా సంక్రాంతులు

తెలుగువారి పెద్ద పండుగ, తొలి పండుగ 'సంక్రాంతి'. ఈ పర్వదిన వేడుకలకు గుంటూరు, బాపట్ల, నరసరావుపేట కేంద్రాలు శనివారం వేదికలుగా నిలిచాయి. తెలుగు పండుగ శోభ అందరిలోనూ కనిపించింది. అమాత్యులు, నేతలు, అధికారులు, పురజనులు అందరూ సంప్రదాయ వస్త్రధారులై పండుగకు వన్నె తీసుకువచ్చారు. 'పదిమంది మాత్రమే చేసుకునే పండుగ కాదు / పదిమందితో కలసి చేసుకునే పండుగ' అనను కునేలా వారంతా ఒక్కటై పర్వదినాన్ని జరుపుకున్నారు. భోగి మంటలు, పతంగుల ఎగురువేత వంటి కార్యక్రమాలతో వన్నె తెచ్చారు. 'సంక్రాంతి' ఒంటరిగా మాత్రం రాదు! మహారాణిలా ముందు 'భోగి'ని, తరువాత 'కనుమ'ని వెంటబెట్టుకుని చెలికత్తెల మధ్య రాకుమారిలా వస్తుందన్న మాటలను నిజం చేసేలా వారంతా సాంస్కృతిక కదంబాన్ని ఆస్వాదించారు. –సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు



సత్తెనపల్లిలో జరిగిన సంబరాల్లో నృత్యం చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

నిబంధనాలు ఏవీ?

- నీళ్లొదిలేసిన యంత్రాంగం
- ఆర్టీసీ బస్టాండ్ వద్ద యథేచ్ఛగా ప్రైవేట్ బస్సుల నిలుపుదల
- ఆర్టీసీ ఆదాయానికి భారీ గండి
- ఆర్టీవో చెప్పినా వినే నాథుడేడీ?
- తనిఖీలన్నీ తూతూ మంత్రమే!
- సమావేశాలకే పరిమితమవుతున్న అధికారులు



ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రైవేట్ బస్సులు నిలిపిన దృశ్యం



రోడ్డుపై అడ్డంగా నిలిపిన ప్రైవేట్ బస్సులు

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): తూతూ మంత్రంగా తనిఖీలు.. నీటిపై రాతలను తలపిస్తున్న అధికారుల మాటలు.. నిబంధనలకు నీళ్లొదిలేసిన పరిస్థితులు.. చట్టాలను చుట్టంగా భావిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు.. సమావేశాలకే పరిమితమవుతున్న అధికారులు.. ఏదో ఒకరోజు చుట్టపు చూపుగా వ్యవహరిస్తున్న ఆర్టీవో అధికారులు.. ఇవే గుంటూరులో ప్రైవేట్ ట్రావెల్స్ ఇష్టారాజ్యానికి ఊతంగా నిలుస్తున్నాయి.

బస్టాండు పరిసరాలే అడ్డా!

మోటార్ వెహికల్ రూల్స్‌ను బేఖాతరు చేస్తూ.. గుంటూరు ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు రోడ్డు రవాణా శాఖ అధికారులకు సవాలు విసురుతున్నారు. తమను ఎవరు ఏమీ చేయలేరనే భావనతో పేట్రేగిపోతున్నారు. నిత్యం నష్టాల బాటలో పయనిస్తున్న ఆర్టీసీ ఆదాయానికి మరింత గండి కొడుతున్నా.. ఆర్టీవో అధికారులు మాత్రం నిద్రావస్థలో కునారిల్లుతున్నారు. గుంటూరు నగరంలో 100కుపైగా ప్రైవేట్ ట్రావెల్స్ ఉండగా, జిల్లా వ్యాప్తంగా 170 ఉన్నాయని తెలుస్తోంది. మోటార్ వెహికల్ రూల్ ప్రకారం.. ఆర్టీసీ బస్టాండ్‌కు రెండు కిలోమీటర్లు లోపు ప్రైవేట్ వాహనాలు నిలపకూడదనే నిబంధనలు ఉన్నాయి. నగర, పట్టణ పరిధిలో రెండు కిలోమీటర్లు ఆయా డిపోల పరిధిలో ఒక కిలో మీటరు దూరంగా ఉంచాలనేది చట్టం. ఆర్టీసీ ఆదాయానికి గండి పడకుండా నిలువరించేందుకు ప్రైవేట్ బస్సులను ఆర్టీసీ పరిసర ప్రాంతాల్లో ఉండనివ్వరు. అయితే బస్సులు నిలవకుండా నిలువరించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆర్టీవో శాఖ పరిధిలోకి వస్తుంది. దీనిని పట్టించుకోవాల్సిన ఆర్టీవో శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. తనిఖీలు చేపట్టిన అధికారులు కళ్ల ముందే బస్సులు నిలబడుతున్నా.. మనకెందుకులే అన్న చందంగా వ్యవహరించటం సర్వత్రా విమర్శలు తావిస్తోంది. ప్రైవేట్ యాజమాన్యాల నుంచి ముడుపులు అందటంతోనే నిబంధనలకు తిలోదకాలిచ్చారనే వాదనలు లేకపోలేదు.

సమావేశాలు సరే, మరి చర్యలేవి ?

సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రైవేట్ దందా నడుస్తోంది. అధికారులు మాత్రం తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నారు. కానీ బస్సులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిలపకూడదన్న విషయాన్ని మరిచిపోయారు. ఈ 12వ తేదీన డీటీసీ షేక్ కరీం తన కార్యాలయంలో సమావేశం పెట్టి మరీ.. బస్సులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిలపవద్దని స్పష్టం ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. ప్రైవేట్ యాజమాన్యాలు కనీసం లెక్కచేయడం లేదు. అదేరోజు రాత్రి బస్టాండ్ వద్ద బస్సులు నిలబెట్టి.. ప్రయాణీకులను ఎక్కించుకున్నారు.

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం!

నిబంధనల సంగతి అటుంచితే.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నిత్యం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఇరువైపులా నిలబెడుతున్నారు. దీంతో ట్రాఫిక్‌కు సైతం తీవ్ర అంతరాయం కలుగుతోంది. సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో ట్రాఫిక్ పోలీసులు బస్సులు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం అటువంటి చర్యలు లేకపోవటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగి.. వాహనచోదకులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కేసులు నమోదు చేస్తున్నాం



ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రైవేట్ బస్సులు నిలపకూడదని స్పష్టంగా ఆదేశాలు జారీ చేశాం. నిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే పలు జరిమానాలు సైతం విధించాం. అధికారులతో తనిఖీలు ముమ్మరం చేస్తాం. ఖచ్చితంగా బస్సులు నిలవకుండా నిలువరిస్తాం. –షేక్ కరీం, డీటీసీ, గుంటూరు

నోటీసులు జారీ చేశాం



బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రైవేట్ బస్సులు నిలబెడుతున్న మాట వాస్తవమే. ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా బస్సులు నిలబెట్టకూడదని, ఆర్టీవో చట్టాలని పాటించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. బస్సులను నిలబెడితే ఖచ్చితంగా చర్యలు తీసుకోవటంతో పాటు జరిమానాలు విధిస్తాం. – నిసార్‌భాషా, సీఐ, ట్రాఫిక్, ఈస్ట్

జగనన్న హయాంలో ప్రతిరోజూ పండుగే



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున

వేమూరు: జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రజలందరికీ ప్రతిరోజు పండగేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. వేమూరు మండల కేంద్రంలో శనివారం జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పండగలు అంటే సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడంతో పాటు పెద్దలు చూపిన మార్గంలో ముందుకు సాగాలన్న స్ఫూర్తిని అందస్తాయన్నారు. సంక్రాంతి రైతుల పండగన్నారు. తెలుగు లోగిళ్లకు సంక్రాంతి తొలి కాంతులు తీసుకు వస్తుందని చెప్పారు. శనివారం భోగి మంటలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. భోగి పండగ పెద్దలను గౌరవించాలన్న సందేశాన్ని, సంక్రాంతి ప్రకృతిని, పశు సంపదను కాపాడుకోవాలన్న స్ఫూర్తిని, కనుమ పండగ తెలియజేస్తాయన్నారు.

ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు



చిలకలూరిపేట: సంక్రాంతిని పురస్కరించుకొని ప్రజలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే రైతులు, పల్లెలు గుర్తుకొస్తాయని, పాడి పంటలతో రైతులు, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



భట్టిప్రోలు: తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకమైన అతి పెద్ద పండుగ సంక్రాంతి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ప్రతి ఇంట్లోని తెలుగు లోగిళ్లల్లో రంగు రంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కొత్త దుస్తులు, మరెన్నో సంబరాలతో మన సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పే సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



గుంటూరు ఎడ్యుకేషన్: తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి జిల్లా ప్రజల కుటుంబాల్లో సంతోషాలను నింపాలని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి బాటలో పయనిస్తూ, పండుగ శోభతో కళకళ లాడుతున్నాయని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

సినిమా హడావుడి ... నిండు ప్రాణం బలి


తాడేపల్లి రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. ఎంటీఎంసీ పరిధిలోని నిడమర్రుకు చెందిన కర్రి మరియదాసు(55) బైక్‌పై మంగళగిరి నుంచి నిడమర్రులోని ఇంటికి వెళుతున్నాడు. అదే సమయంలో నిడమర్రు నుంచి ముగ్గురు యువకులు మంగళగిరిలో సినిమాకు వెళ్లాలని హడావుడిగా అతి వేగంగా వచ్చి శిబిరం- నవులూరు గేటు మధ్య ఎదురుగా వస్తున్న మరియదాసు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మరియదాసు అక్కడికక్కడే మృతి చెందాడు. ముగ్గురు యువకులు కూడా బండి మీద నుంచి కింద పడడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసుల ఘటనా స్థలానికి వెళ్లి మృతి చెందిన కర్రి మరియదాసు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



నకిలీ బంగారం అమ్మిన ఇద్దరు అరెస్ట్

బేస్తవారిపేట: నకిలీ బంగారు బిస్కెట్లు అమ్మిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు కంభం సీఐ రాజేష్‌కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. సీఐ కథనం ప్రకారం.. పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన అత్త, అల్లుడు తురక సురేష్, అచ్చంపేటకు చెందిన గుంజి కోటేశ్వరమ్మ పరిచయం లేని వారికి ఫోన్ చేసి పరిచయం చేసుకుంటారు. మా వద్ద బంగారు బిస్కెట్లు ఉన్నాయని, తక్కువ రేటుకు అమ్ముతామంటూ నమ్మిస్తారు. ఈ నేపథ్యంలో గత నెల 15వ తేదీన బేస్తవారిపేట మండలం చిన్న ఓబినేనిపల్లెకు చెందిన కాకర్ల గురువర్‌కుమార్‌తో ఫోన్‌లో పరిచయం పెంచుకుని మాయ మాటలు చెప్పి రూ.2 లక్షలకు అరకేజీ నకిలీ బంగారం బిస్కెట్‌ను అమ్మారు. గురువర్‌కుమార్ బిస్కెట్‌ను చెక్ చేయిస్తే నకిలీగా తేలింది. అమ్మిన వ్యక్తులకు ఫోన్ చేస్తే స్విచ్‌ఆఫ్‌గా వస్తోంది. ఈనెల 11వ తేదీన బేస్తవారిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శనివారం పందిళ్లపల్లె వద్ద తురక సురేష్, గుంజి కోటేశ్వరమ్మలను అరెస్టు చేశారన్నారు.





18న కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

గుంటూరు ఎడ్యుకేషన్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ కానిస్టేబుల్ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. బ్రాడీపేట 2/7వ లైనులోని సంఘ జిల్లా కార్యాలయంలో కానిస్టేబుల్ పోస్టుల మోడల్ పరీక్ష ప్రచార పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుశాఖలో కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలని కోరిన డీవైఎఫ్ఐ నోటిఫికేషన్ విడుదల తర్వాత అభ్యర్థుల కోరిక మేరకు వయో పరిమితి పెంచాలని ఇతర సంఘాలను కలుపుకుని ఆందోళన చేసిందన్నారు. ప్రిలిమినరి పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం నిపుణులైన అధ్యాపక బృందంతో రూపొందించిన ప్రశ్నపత్రంతో మోడల్ పరీక్ష నిర్వహిస్తోందని పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ మాట్లాడుతూ కానిస్టేబుల్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. వివరాల కోసం 9490099992, 9100639089లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ఎం.కిరణ్‌కబీర్, అఖిల్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు రూపస్, ప్రజాసంఘాల నాయకులు బి.ముత్యాలరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



డీవైఎఫ్ఐ మోడల్ కానిస్టేబుల్ పరీక్ష పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, కృష్ణకాంత్

మధుబాబుకు ఐఆర్ఎస్ హోదా

- అసిస్టెంట్ కమిషనర్ ఐఆర్ఎస్ పదోన్నతితో ఉత్తర్వులు
- ఒకే ఇంట్లో ఇద్దరు ఐఆర్ఎస్‌లు



తెనాలి: పట్టణానికి చెందిన సెంట్రల్ జీఎస్టీ సూపరింటెండెంట్ మధుబాబు దోనేపూడికి ఐఆర్ఎస్ హోదా లభించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఉత్వర్వులు (నెం.5/2023, తేదీ.13.01.2023) ప్రకారం అసిస్టెంట్ కమిషనర్, ఐఆర్ఎస్‌గా పదోన్నతి లభించింది. మధుబాబు ప్రస్తుతం విజయవాడలోని సెంట్రల్ జీఎస్టీ రేంజి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా చేస్తున్నారు. 1993 జూన్ 18న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్‌లో ఉద్యోగ జీవితం ఆరంభించిన మధుబాబు, 2006 జూన్ 10న సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందారు. రాజమండ్రి, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, అనంతపూర్, తిరుపతి, గుంటూరులో పని చేశారు. ప్రస్తుతం వచ్చిన పదోన్నతి ప్రకారం అసిస్టెంట్ కమిషనర్, ఐఆర్ఎస్‌గా త్వరలోబదిలీ కానుంది. ఇంకా మధుబాబు కుమారుడు దోనేపూడి విజయబాబు కూడా ఐఆర్ఎస్ అధికారిగా ఎంపికయ్యారు. సివిల్స్ పరీక్షల్లో నెగ్గి ప్రస్తుతం ఐఆర్ఎస్ అధికారిగా ట్రెనింగ్‌లో ఉన్నారు. ఫలితంగా ఒక ఇంట్లో ఇద్దరు ఐఆర్ఎస్ అధికారులు ఉన్నారు.

ముగ్గురికి గాయాలు

వరికుంటపాడు: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడిన ఘటన మండల కేంద్రమైన వరికుంటపాడు సమీపంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ ఫోరెనిక్స్ ల్యాబ్‌లో వైద్యాధికారిగా పనిచేస్తున్న శేషగిరిరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ జిల్లాకు వెళ్తున్నారు. వరికుంటపాడు సమీపంలోకి వచ్చేసరికి కారు అదుపుతప్పి వంతెన పైనుంచి కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో శ్రీనివాసులు, శేషగిరిరాజు, లక్ష్మీభవాని గాయపడ్డారు. మెరుగైన చికిత్స నిమిత్తం బాధితులను ప్రకాశం జిల్లా పామూరుకు తరలించారు. ఎస్ఐ బాలమహేంద్రనాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేశారు.







సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవజ్ఞులైన స్త్రీ/పు॥ లచే కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు: 9297309612, 9847807270

EDUCATION

SPOKEN ENGLISH

■ కేవలం 30రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. సెల్ : 9440181403, 7780618307

REAL ESTATE

■ గుంటూరులో గోరంట్ల చుట్టుప్రక్కల ఇన్నర్‌రింగ్ రోడ్ భాష్యం స్కూలు చుట్టుప్రక్కల జనచైతన్య & ఇతర వెంచర్‌లలో ప్లాట్లు స్థలములు అమ్మదలచిన /కొనదలచిన సంప్ర: కె. విజయ. 9169446789

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9848773955

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ 9492770739

■ హైదరాబాద్ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలో ఇళ్ళు, స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ సంప్ర: 6281494079

■ గుంటూరు, గోరంట్ల, లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు, అపార్ట్‌మెంట్లు, జనచైతన్య GPR, ఉడా అప్రూవల్ ప్లాట్లు మీ ప్లాట్లు తెలియక పోయిన అ/కొ సంప్ర॥ 9441065489

■ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లికార్జునపురం కాలనీ & జనచైతన్య వెంచర్‌లో అజయ్, విజయ్, ప్రగతి, అర్జున్, దివ్య, భారతి ప్లాట్లు అ/కొ 9848986831. మన్నెం లతీష్ గౌడ్



FLAT FOR SALE

■ Ready to Occupy. గుంటూరు, స్తంభాలగరువు సెంటర్లో, రామాలయం గుడి దగ్గర 1780 చ.అ. 3 BHK ఫుల్ ఫినిష్డ్ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ (4 ఫ్లోర్స్, 1 ఫ్లోర్ కి 1 ఫ్లాట్) అమ్మకమునకు కలవు. 98666 66484

■ గుంటూరు గుజ్జనగుండ్ల, మారుతీనగర్ 2వ లైనులో నీలిమా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో 3 BHK-1660 Sft. తూర్పు ఫేసింగ్, ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మకం. సంప్ర: 9949918477

■ బ్రాహ్మలకు/క్షత్రియులకు/వైశ్యులకు మాత్రమే గుంటూరు సిటీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు విజయ్ డిజిటల్ షోరూమ్ వెనుక ప్రక్క ఉన్న భవనము నందు 3బెడ్‌రూమ్ 2206 చ॥అ॥ ఉ॥ఫేస్ అమ్మబడును. ఫ్లోర్‌కు ఒక్కఫ్లాట్ బ్రోకరేజ్ లేదు. 9121357197

■ గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్‌లో 80అ॥ రోడ్డు ఫేసింగ్ 3BHK 1600SFT నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఫుల్ ఫినిష్, అద్దె రూ.13,000/- 8977778012, 8978855678

■ గుంటూరు శ్యామలానగర్ 4వలైను సాయినధన్ అపార్ట్‌మెంట్ నందు 1వఫ్లోర్ తూర్పుఫేసింగ్ 1000Sft రీమోడల్, ఫ్లాట్ నెం.4 కారు పార్కింగ్‌తో అమ్మబడును: 9885791146

■ 2BHK 1000.Sft Flat for Sale 1st Subbamma Residency, Bosu Bomma Centre, Venigandla (V), Price: 21.50 L. 9502006419, 9346928358

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 8885043899

■ గుంటూరు సిటీ S.V.N. కాలనీ (వైష్ణవి నగర్) 1665 Sft, All 3 BHK, East/West ఫేసింగ్, Ready to occupy ఫుల్లీ ఫినిష్డ్ ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. తేజ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి ప్రాజెక్ట్. ✆ 8309719958

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8309719958

■ 3 B/R Flat East face 2270 Sft, Full Finshed ready to occupy, Ratnagiri colony, 1st line, Near Reliance mart, Guntur: 9100029529

HOUSE FOR SALE

■ గుంటూరు లాలాపేట పెద్ద మసీదు వద్ద 110 చగ॥ పడమర ఫేసింగ్ ఇళ్ళు, 60చగ॥ ఉత్తరం ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9182513352

■ గుంటూరు నల్లపాడురోడ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పడమర ఫేసింగ్ 37x77 కొలతలు గల 316 చ॥గ॥లలోని ఇల్లు(H.No.HIG.111) అమ్మబడును. 9440247076

■ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యాక్మీగ్లోబల్ స్కూల్‌కి దగ్గరలో 144చ॥గ॥ ఇండిపెండెంట్ హౌస్ అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలదు. 9666666034, 7396704509

LAND FOR SALE

■ రేణంగివరం జాగర్లమూడివారిపాలెం గ్రామాల మధ్యలో నేషనల్ హైవే ప్రక్కన 1/2 లేదా 1 ఎకరా స్థలం (కమర్షియల్ ల్యాండ్) అమ్మబడును ఆసక్తికలవారు కాంటాక్ట్ పాత పొగాకు కంపెనీ శ్రీరామ్ వే బ్రిడ్జి ఎదురు, రేణంగివరం ✆ 77021 38324, 96188 99078

OLD BUILDING

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగుల గొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

■ పాతబిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు, పగుల కొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప ఐరన్ కొనబడును, సెల్లార్‌తీయబడును: 8839394993

PLOT FOR SALE

■ గు॥ 6,500/- గుంటూరు మార్కెట్ సెంటర్ & రైల్వేస్టేషన్ నుండి 4 Km ఏటుకూరులో గుంటూరు మున్సిపల్ లిమిట్స్ 5 - 6 సం॥లో ఇంటి నిర్మాణమునకు అనువైన 125, 150, 175 చ॥గ॥ స్థలములు అమ్మకమునకు కలవు. 24 గం॥ రవాణా, 30అ॥రోడ్డు,బ్యాంకులోన్ సౌకర్యంతో 9912198906

■ 114 గజాల ప్లాట్ కేవలం రూ. 5,13,000/- లకే కాటూరి మెడికల్ కాలేజ్ దాటిన తరువాత నడింపాలెం, చిన్నకోండ్రుపాడు దగ్గరలో, వాయిదాల పద్ధతి కూడా కలదు. 9182427784

■ నరసరావుపేట కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో మెయిన్‌రోడ్‌ను అనుకొని ఉన్న ఏపీ DTCP అప్రూవ్డ్ లే అవుట్ (LP No.29/2022/G) KK గ్రీన్ సిటీ నందు 4 సెంట్లలో 13 యూనిట్ల కట్టబడితో ఇండిపెండెంట్ ఇళ్ళు కేవలం 32 లక్షలలో అమ్మకానికి కలవు. కాల్: 7036881159

■ గుంటూరు కొత్తపేట శివాలయం వెనుక వడ్డూరివారివీధిలో నార్త్-ఈస్ట్ రోడ్ ఫేస్ గల 700 గజాల స్థలం (బస్టాండ్-రైల్వేస్టేషన్ లకు దగ్గరగా) అమ్మబడును. 9440281961

■ గుంటూరు బస్టాండ్‌కి 7 కి.మీ. డెవలప్ వెంచర్స్ నందు 120 చ.గ.ప్లాటు రూ.7 లక్షలు (ఉప్పలపాడు) మరియు 162 చ.గ. రూ.15 లక్షలు (బుడంపాడు) స్పాట్ రి. 83175 28182

■ గుంటూరు హౌసింగ్‌బోర్డు కాలనీలో శివం స్కూల్ ఎదురు, (కొ17x90) గల 140 గజల ప్లాట్ ఉత్తరం+పడమర రోడ్ ఫేసింగ్‌గల కార్నర్ బిట్ అమ్మకమునకు కలదు: 8106615807

RENT

■ గుంటూరు ఆటోనగర్ బైపాస్‌రోడ్ ఎదురుగా 8300 చ॥అ॥ల గోడౌన్ 150 HP పవర్‌తో అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9848126934

LEASE

■ విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిలో మంగళగిరి DGP ఆఫీసు ఎదురు సర్వీస్ రోడ్‌లో హ్యాపీ రిసార్ట్స్ దగ్గర, సర్వీస్ రోడ్‌ను అనుకొని 20,000 చ.అ. కమర్షియల్ ప్రిమిసెస్ లీజుకు ఇవ్వబడును. 9848918203

■ Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228.

TOLET

■ 11,000/- Rent 3BHK Flats (1700Sft) Cup Boards car Parking all amenites Tenali Road Flyover, Mangalagiri Employees only. Cont: 9618258119

■ శారదా కాలనీ, 28వలైను (G+2) బిల్డింగ్ నందు Double Bed Room, 1st ఫ్లోర్ కబోర్డ్స్ మరియు కార్ పార్కింగ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు: 9704442763

SHOP FOR SALE

■ షాపు అమ్మకమునకు (17x28) తూర్పు ఫేసింగ్ GTరోడ్ రిమ్యాలీ హోమ్స్ మరియు (10x11) షాప్స్ అద్దెకు/అమ్మకానికి కలవు. సంప్ర: 9912345688

VILLAS FOR SALE

■ గుంటూరు సిటీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఇన్నర్ స్క్వేర్ రెస్టారెంట్‌కి దగ్గర 150 చ॥గ॥ల లో లగ్జరీ డూప్లెక్స్ విల్లాస్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9393789444

SERVICES

ASTROLOGY

■ Numerology & Astrology : new born baby names, C-Section timing, Shop names, vehiclenc's, Marraige compatabality, student education.Cont: 9392760817

BUSINESS OFFER

■ Royal Paradise, Naidu Gari Biryani offering franchises in Guntur at lowest prices. Interested can Contact: 7799648888.

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్: 4-1/2,6-1/2,7"&8" ఇంచుల బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా, LVR కల్బ్రక్కన, గుంటూరు. 9866222717, 9848189897

GOLD FINANCE

■ శ్రీనివాస్ గోల్డ్ కంపెనీ : బంగారం కొనబడును బ్యాంకుల, ముత్తూట్, ఏ ఇతర సంస్థలలోనైనా వున్న బంగారం విడిపించి ఆ రోజు మార్కెట్ రేటు ప్రకారం కొనబడును. సంప్ర॥ 8106615807

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

HOME CARE SERVICES

■ శ్రీ షణ్ముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ : మీ పిల్లలను, వృద్ధులను, పేషంట్లను చూసుకొనుటకు అనుభవము కలిగిన పనివారిని మీ ఇంటికి పంపబడును: 8247485450, 8142692107

MISSIONARY FOR SALE

■ మంచి అవకాశం. కాగితపేక (వీస్) కొబ్బరి బోండాల నుంచి కొబ్బరి పీచుతీసి కొబ్బరి తాడుగా తయారుచేసే మంచి కండిషన్‌లో ఉన్న మిషన్ అమ్మకమునకు కలదు. 8247510989/ 8143831310

OLD AGE HOME

■ గుంటూరు నందు వృద్ధులకు, వితంతువులకు, ఏఆధారంబందీలేని మహిళలకు వసతి కలదు. వర్కింగ్ ఉమెన్‌కు తక్కువ ఫీజుతో అన్ని వసతులతో హాస్టల్ కలదు: 8977365999

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ: 5 సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్ & ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను.P/T సెకండరీ ఇన్‌కమ్ ఆన్‌రోల్, జీ: 5-30 వేలు+ ఇన్సెంటీవ్స్ +కమీషన్ టీమ్ బిల్డింగ్ మాత్రమే. 9959027391

■ గుంటూరు, నల్లపాడు, మంగళగిరి, పేరేచర్ల, పొన్నూరులలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. Exp-2y జీ:14,500/-. సంప్ర: 9100097782

■ మా ఫార్మసీ నందు పనిచేయుటకు క్రొత్తవారు అనుభవం గలవారు కావలెను. జీ: 7,000-15,000/-అ.డ్రిమ్స్ కార్పొరేట్ ఆఫీస్, నగరంపాలెం,గుంటూరు. 7799466677, 7799789599

■ హోటల్ కుంభకర్ణ కొరిటెపాడు నందు పనిచేయుటకు రూమ్స్ క్లీన్ చేయుటకు బాయ్స్/గర్ల్స్ కావలెను. జీతం: 10,000/- సంప్ర: 80564 30833

■ అమరావతిలోని ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ల్యాబ్ టెక్నీషియన్, Optometrist X-ray టెక్నీషియన్ కావలెను. 8886846868

■ నర్సులు (ANM, GNM) వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు కావలెను. భార్యభర్తలకు ఉచిత వసతి కల్పించబడును. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. నం: 8898281983, 9618655448, 9490025227

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843134

■ గుంటూరు లాలాపేటలోని ప్రముఖ క్లాత్ గొడౌన్ నందు వర్క్ చేయుటకు లేడీ అకౌంటెంట్ కావలెను. ట్యాలీ + కంప్యూటర్ అనుభవం తప్పనిసరి: 9885179687

■ తాడికొండ, పెదకాకాని, కొప్పురావూరు, పెదకాకాని, ఆటోనగర్, గుంటూరు సిటీలలో 12గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్‌కావలెను.అ.10th,ఇంటర్, ఎత్తు5.6, వ.25-45సం॥ జీతం.12000-14000, హోస్టింగ్ లేడీస్ కావలెను.8గం॥-8000: 7989846488

■ తెనాలి RTC బస్టాండ్‌లోని KSR సైకిల్ స్టాండ్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. చదవటం వ్రాయటం తెలిసి ఉండవలెను. జీతం 10 వేలు. ✆9848099630

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కంపెనీలో 4సం॥ Tally లో Accounts అనుభవం గల అకౌంటెంట్ కావలెను. జీతం అనుభవంను బట్టి ఇవ్వబడును. 8977244736, 9490157852

■ గుంటూరులోని కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను, హౌసింగ్ కన్‌స్ట్రక్షన్‌లో అనుభవమున్న సూపర్ వైజర్ & సైట్ ఇంజనీర్ కావలెను: 9248198399, 9246485988

■ గుంటూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు Accountentకావలెను. అర్హత: BCom Computers వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం: 9000. సంప్ర॥అరండల్‌పేట 14/1 : 7093718555

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్&ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను.P/T సెకండరీ ఇన్‌కమ్ ఆన్‌రోల్, జీ: 5-30 వేలు +ఇన్సెంటీవ్స్+ కమీషన్ టీమ్ బిల్డింగ్ మాత్రమే. 9949839400

■ బార్ & రెస్టారెంట్లో పనిచేయుటకు P/T, F/T వెయిటర్స్ సప్లయర్స్, కిచెన్ సూపర్‌వైజర్లు, లిక్కర్ బాయ్స్ కావలెను. రూం+భోజన వసతి సౌకర్యం. : 8573271161, 8143198968

■ ఇంటివద్దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:7993088238

■ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రముఖ విద్యా సంస్థ గుంటూరు నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీచర్స్, టెలికాలర్స్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 8919578052

■ గుంటూరు స్తంభాలగరువు ప్రభాత సింధూరి సంస్థలో వింగర్‌వ్యాన్ నడుపుటకు హెవీ లైసెన్స్ డ్రైవర్ కావలెను. జీతం: 15,000/- వసతి కలదు. సంప్ర॥ 9030445209, 9392227337

■ నరసరావుపేట Samsung సర్వీస్ సెంటర్ నందు కంప్యూటర్ వర్క్ చేయుటకు స్త్రీ/పు॥లు కావలెను. అర్హత Any డిగ్రీ, సంప్ర: 7569474437, 9398008785

■ We are looking for experienced 3DS Max Interior designer with experience at Lakshmipuram, Guntur: 9848924000

■ Wanted female B.Pharmacist, D.Pharmacist 8 hours shift and experience Lady Computer operator, GNM, ANM Nursing staff: 8498999939, 9848992600

■ NRI తల్లిదండ్రులకు, వృద్ధులకు వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ Wanted field executives in Guntur location for Banking sector (Fullerton & HDFC) Good Salary + Ince. + Petrol allowance. Ph : 90320 91126

■ Male పేషెంట్‌ని చూసుకొనుటకు అనుభవం కలిగిన కేర్ టేకర్స్ / కాంపౌండర్ పాస్‌పోర్ట్ కలిగినవారు సింగపూర్‌కి కావలెను. సెలరీ Sal: 25K ✆ 78158 35561, 90322 56909

■ నరసరావుపేటలో బ్యాంక్ స్ట్రీట్ నందు సాయి మానస ఇంటర్నెట్ & పాన్‌కార్డ్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు॥లు కావలెను. జీతం: 6000/- to 10,000/- 9652544569, 7036699628



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వారా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


క్లుప్తంగా

ఎస్సీలు రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి

నెహ్రూనగర్: ఎస్సీలు చైతన్యంతో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిశెట్టి ధర్మయ్య పేర్కొన్నారు. శనివారం అరండల్‌పేటలోని ఓ హోటల్‌లో సంఘ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్‌కు రావాల్సిన ప్రమోషన్ల విషయంలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు వెంకటరావు, వనమా వజ్రబాబు, రత్తయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రెడ్ల పేరుతో సినిమాలు నిర్మించి రెడ్లను విమర్శిస్తే సహించం

ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి



నెహ్రూనగర్: రెడ్ల పేరుతో సినిమాలు నిర్మించి రెడ్డి సామాజిక వర్గాన్ని చులకన చేసే విధంగా సినిమాల్లో విమర్శిస్తే సహించేది లేదని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు. గుంటూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీరసింహారెడ్డి సినిమాలో నటుడు బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. సినిమాలు నిర్మించేందుకు రాయితీలు పొంది, రేట్లు పెంచుకునేందుకు ప్రభుత్వాన్ని అభ్యర్థించి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

పెదకాకాని: గుంటూరు చానల్‌లో గల్లంతై మృతి చెందిన వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది. పెదకాకాని సంకూరివారిపేటకు చెందిన బొట్టు బాబ్జి పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాబ్జి గురువారం అతని బాబాయి రాజశేఖర్, మరో స్నేహితుడు కనపర్తి మరియదాసుతో కలిసి పెదకాకాని శివారులోని గోళ్ల మూడి రోడ్డులో ఉన్న గుంటూరు చానల్ (కొత్త కాలువ)కు బహిర్భూమికి వెళ్లాడు. నీటిలో పడి గల్లంతయ్యాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాబ్జి (35) కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆయన మృతదేహం శనివారం పొక్లెయిన్ సహాయంతో వెలికితీశారు. పోస్టుమార్టం అనంతరం బాబ్జి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. అయితే మృతుడి భార్య బట్టు రమ్య తన భర్త బాబ్జి మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు. మృతుడితో పాటు గుంటూరు చానల్‌కు వెళ్లిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

సంక్రాంతి సంబరం.. ఆనందం అంబరం

- భోగి మంటలు, గంగిరెద్దులు, డప్పు విన్యాసాలు..
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రముఖుల నృత్యాలు
- సంక్రాంతి శోభతో నూతన సందడిని సంతరించుకున్న ఎన్టీఆర్ స్టేడియం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి



ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో భోగి మంట వెలిగిస్తున్న రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరి, మేయర్ కావటి, కమిషనర్ కీర్తి దంపతులు

నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు 3వ రోజు రెట్టింపు ఉత్సాహంతో అంబరాన్నంటాయి. శనివారం ఉదయం భోగి మంటలతో ప్రారంభమైన సంబరాల్లో చిన్నారులకు భోగి పండ్లు పోయడం, హరిదాసుల సందడి, గంగిరెద్దుల విన్యాసాలు, గాలిపటాలు, పావురాలను ఎగరవేయడం, డప్పుల దరువులతో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సందడిగా జరిగాయి. సంబరాల్లో పాల్గొన్న ప్రజలు రెట్టించిన ఉత్సాహంతో నృత్యాలు చేయడం, వారి ఉత్సాహానికి తోడుగా మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏసురత్నం, నగర కమిషనర్ కీర్తి చేకూరి దంపతులు కూడా వారితో కలిసి నృత్యం చేస్తూ సంబరాలకు మరింత సందడిని, ప్రజల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి తెలుగువారి ఇంట నూతన వెలుగులు, శోభను తెస్తుందన్నారు. నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధతో నగరానికి పండుగ శోభను తెచ్చిందన్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో నగరపాలక సంస్థ చేపట్టిన సంక్రాంతి సంబరాలు గ్రామీణ వాతావరణంలో పండుగ చేసుకున్న అనుభూతిని కల్గిస్తున్నాయన్నారు. మేయర్ కావటి శివ నాగమనోహర్, కమిషనర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌లు మాట్లాడారు. అడిషనల్ సెక్రటరీ (సీఎఫ్ఎస్ఎస్ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ఆఫ్ సీఎఫ్ఎంఎస్) బి.సునీల్ కుమార్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, డెప్యూటీ మేయర్ షేక్ సజీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ డెప్యూటీ కమిషనర్లు టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, ఇంజినీరింగ్, ఇతర విభాగాల అధికారులు, నగర ప్రజలు పాల్గొన్నారు.



చిన్నారులకు రేగిపండ్లు పోస్తున్న కమిషనర్ కీర్తి దంపతులు



గంగిరెద్దు విన్యాసాలు



స్టెప్పులు వేస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి, మిర్చి యార్డు చైర్మన్ ఏసురత్నం



నెహ్రూనగర్‌లో భోగిమంటలు వెలిగిస్తున్న తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా



భోగి మంట వద్ద డప్పు విన్యాసాలు



సంక్రాంతి సంబరాల్లో నృత్యం చేస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి దంపతులు

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

పట్నంబజారు: జిల్లా ప్రజలకు శాసనమండలి సభ్యుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందాల సిరులు తేవాలని ఆకాంక్షించారు. పండుగ సంబరాలతో తెలుగు లోగిళ్లలో వెలుగుల సిరులు వెల్లివిరియాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని కుటుంబాలలో మరింత ప్రగతితో కూడిన మార్పు తేవాలని కోరారు.

నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

నెహ్రూ నగర్: నగర ప్రజలకు మేయర్ కావటి శివ నాగమనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరిలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతిని భోగభాగ్యాలతో, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులందరితో కలిసి జరుపుకోవాలన్నారు. ఈ సంవత్సరం అంతా ప్రజలకు మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

నగరంలో సంక్రాంతి శోభ

పాత గుంటూరు: తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని నగరమంతటా పండగ వాతావరణం నెలకొంది. శనివారం భోగి పండుగ సందర్భంగా వీధుల కూడళ్లలో, గృహాల వద్ద భోగిమంటలు వేశారు. ఇక సంక్రాంతి షాపింగ్‌తో నగరంలోని రెడీమేడ్ వస్త్రాలు, పూలు, పూజా సామగ్రి, కిరాణా, చెప్పులు తదితర మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. ఇసుకేస్తే రాలనంత జనంతో రద్దీగా మారాయి.

ఘనంగా భోగి వేడుకలు

పట్నంబజారు: గుంటూరు తూర్పు నియోజకవర్గంలో శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. 56వ డివిజన్ నెహ్రూనగర్‌లో కార్పొరేటర్ అయిశెట్టి దుర్గా, శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో వేకువజామున భోగి మంటలు వేశారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా ముఖ్యఅతిథిగా పాల్గొని భోగి మంటలను వెగిగించారు. అనంతరం కోలాట వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే ముస్తఫా అందరిని ఉత్సాహపరిచారు. అనంతరం లాలాపేట వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణోత్సవంలో పాల్గొని, అన్నదానం చేశారు. అబ్దుల్ సలామ్, హుస్సేన్, ఉమామహేశ్వరరావు, రమేష్, వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న ఓ వస్త్ర దుకాణం



లాలాపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కనుల పండువగా గోదా రంగనాథుల కల్యాణం..

ఆర్.అగ్రహారంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా గోదా రంగనాథుల స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకుడు కన్నా లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అష్టలక్ష్మీ సేవామండలి ఆధ్వర్యంలో గోదా కృష్ణుల కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఆలయ గౌరవాధ్యక్షుడు తవిడిశెట్టి రామలింగేశ్వరరావు, అధ్యక్షుడు కొత్తూరి వెంకట మోహనరావు నిర్వహించారు. కృష్ణనగర్ లక్ష్మీనారాయణ మందిరం, గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, అరండల్‌పేట అష్టలక్ష్మీ మందిరంలో గోదా రంగనాధుల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

పద్మావతి ఆండాళ్ సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో...

పాత గుంటూరు: లాలాపేటలోని పద్మావతి ఆండాళ్ సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం భోగి పండుగ సందర్భంగా 108 మంది కన్యలచే గోదాదేవి రంగనాయకుల స్వామికి కూడరై పూజ నిర్వహించారు. గోదాదేవి రంగనాయకుల స్వామి వారి తిరు కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కల్యాణంలో పాల్గొన్న కన్యలకు భక్తులకు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి స్వామి, అమ్మవారి కంకణాలు, అక్షింతలు, పాయసం గిన్నె, తీర్థ ప్రసాదాలు అందించారు. ఎమ్మెల్యే షేక్ మహమ్మద్ ముస్తఫా పాల్గొని భక్తులకు పాయసం గిన్నెలు అందించారు. కార్యనిర్వహణాధికారి డి. శ్రీనివాసరావు, చైర్మన్ జయప్రకాశ్ రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

ఘనంగా మకరజ్యోతి దర్శన మహోత్సవం

పాత గుంటూరు: సంపత్‌నగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో క్రేన్ సంస్థల చైర్మన్ గ్రంధి వెంకటసత్యలక్ష్మీ కాంతారావు, లక్ష్మీహైమావతి దంపతుల ఆధ్వర్యంలో శనివారం మకరజ్యోతి దర్శన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని ఆభరణాలతో అలంకరించారు. వేలాదిమంది భక్తుల శరణఘోష నడుమ దంపతులు మకరజ్యోతిని వెలిగించారు. అదే సమయంలో ఆకాశంలో స్వామివారు నక్షత్ర దర్శనమిచ్చారు. అనంతరం కళాకారుల భక్తిగీతాల సంగీత విభావరి అలరించింది. కాంతారావు మాట్లాడుతూ గత 45 ఏళ్లుగా దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. మకరజ్యోతి దర్శనం గుంటూరు చరిత్రలో మరపురానిదని అన్నారు. అయ్యప్ప భక్తులు, క్రేన్ సంస్థల సిబ్బంది, టంగుటూరి మణి, చక్కా శ్రీనివాసు, ప్రముఖులు పాల్గొన్నారు.

మల్లారెడ్డినగర్‌లో...

ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మకరజ్యోతి దర్శనం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. డప్పు శ్రీను బృందం అయ్యప్ప భజన చేశారు. రాము గురుస్వామి పడునెట్టాంపడి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



సంపత్‌నగర్‌లో మకరజ్యోతిని వెలిగిస్తున్న క్రేన్ సంస్థల చైర్మన్ గ్రంధి కాంతారావు

అరండల్‌పేట శివాలయంలో..

అయ్యప్ప సేవా సమాఖ్య ఆధ్వర్యంలో శివాలయంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మకరజ్యోతి దర్శన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్ నిర్వహణలో సిరిపురపు స్వరాజ్యలక్ష్మీ మకర జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా హోమం, పూర్ణాహుతి, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆర్టీసీ స్థలం లీజుకు టెండర్ల ఆహ్వానం

పొన్నూరు: ఆర్టీసీ ఖాళీ స్థలాన్ని లీజుకు ఇచ్చేందుకు టెండర్‌లు పిలిచినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం ఆయన మాట్లాడుతూ డిపోలో ఉన్న 1.5 ఎకరాల ఖాళీ స్థలాన్ని 15 సంవత్సరాలకు అద్దె ప్రాతిపదికపై లీజుకు ఇచ్చేందుకు టెండర్‌లు పిలవడం జరిగిందన్నారు. టెండర్ వేసేందుకు ఫిబ్రవరి 3 తేదీ ఉదయం 10.30 నుంచి 2 గంటల వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణోత్సవం

చేబ్రోలు: చేబ్రోలు మండలంలోని వివిధ గ్రామాల్లో గోదాదేవి కల్యాణోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక రంగనాథస్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణం భక్తిశ్రద్ధలతో సాగింది. గోదాదేవి కల్యాణోత్సవం చేబ్రోలు, శ్రీరంగపురం, శలపాడు, మంచాల గ్రామాల్లోని దేవాలయాల్లో కనుల పండువగా జరిగాయి.

సంక్రాంతి సందడి



ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయం వద్ద భోగిమంట వేసి నాట్యం చేస్తున్న దృశ్యం



సరదాగా కోడి పందేలు వేస్తున్న ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్‌లోని శాసనమండలి సభ్యుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సాంప్రదాయ సందళ్లతో.. సాంస్కృతిక కార్యక్రమాలతో ఆ ప్రాంతమంతా పండుగ శోభ సంతరించుకుంది. పెద్దఎత్తున ప్రజలు తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విరించి వస్త్ర దుకాణం సౌజన్యంతో ప్రథమ బహుమతిగా రూ.10వేల చీర, ద్వితీయ బహుమతి రూ.5వేలు, తృతీయ బహుమతిగా రూ.3వేల చీరలను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరి, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరూ సంక్షేమ సౌఖ్యాలతో జీవించాలని అభిలాషించారు. వేడుకల్లో గుంటూరు నగర డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు మందపాటి శేషగిరిరావు, ముంతాజ్ పఠాన్, బత్తుల దేవానంద్, గనిక జాన్సీ, వెలుగూరి రత్నప్రసాద్, పార్టీ నేతలు గులాం రసూల్, అంగడి శ్రీనివాసరావు, అత్తోట జోసఫ్, నూనె ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



నేడు ఇంగ్లండ్‌తో భారత్ పోరు

సొంతగడ్డపై జరుగుతున్న పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నీలో పూల్ 'డి'లో భాగంగా నేడు ఇంగ్లండ్‌తో భారత్ తలపడుతుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా తొలి మ్యాచ్‌లో స్పెయిన్‌పై 2–0తో విజయం సాధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇంగ్లండ్ తమ తొలి మ్యాచ్‌లో 5–0తో వేల్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో భారత్‌కు గట్టిపోటీ ఎదురయ్యే అవకాశముంది. రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

వన్డే ప్రపంచకప్ టోర్నీకీ పంత్ దూరం!

కారు ప్రమాదానికి గురైన భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ సాధారణ స్థితికి రావడానికే కనీసం ఆరు నెలల సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. ఆ తర్వాతే ఫిట్‌నెస్, ఆట గురించి ఆలోచించగలిగేది! ఈ నేపథ్యంలో పంత్ స్వదేశంలో అక్టోబర్-నవంబర్‌లలో జరిగే వన్డే ప్రపంచకప్ టోర్నీతోపాటు 2023 మొత్తం సీజన్‌కు దూరమయ్యే చాన్స్ ఉంది. పంత్ కుడి మోకాలిలో మూడు లిగ్మెంట్‌లు బాగా దెబ్బ తినగా...రెండింటిని శస్త్ర చికిత్సతో చక్కదిద్దారు.



మెరిసిన శ్వేత, షఫాలీ వర్మ



శ్వేత



షఫాలీ

- అండర్–19 ప్రపంచకప్ టి20 టోర్నీలో భారత్ శుభారంభం
- తొలి మ్యాచ్‌లో 7 వికెట్లతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం

బెనోని: తొలి అండర్–19 టి20 ప్రపంచకప్‌ను భారత మహిళల జట్టు ఘన విజయంతో మొదలు పెట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా అండర్–19 మహిళల టీమ్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగా... భారత్ 16.3 ఓవర్లలో 3 వికెట్లకు 170 పరుగులు చేసింది. షబ్నమ్ వేసిన తొలి ఓవర్లోనే 3 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి వాన్ రెన్స్‌బర్గ్ (23) సఫారీ జట్టుకు శుభారంభం అందించగా, సోనమ్ వేసిన తర్వాతి రెండు ఓవర్లలో కలిపి సిమోన్ లోరెన్స్ (44 బంతుల్లో 61; 9 ఫోర్లు, 1 సిక్స్) 4 ఫోర్లు, సిక్స్ బాదింది. అయితే ఆ తర్వాత ప్రత్యర్థిని భారత బౌలర్లు కట్టడి చేయడంలో సఫలం కాగా, మ్యాడిసన్ ల్యాండ్స్‌మన్ (17 బంతుల్లో 32; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది. ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శ్వేత సెహ్రావత్ (57 బంతుల్లో 92 నాటౌట్; 20 ఫోర్లు), కెప్టెన్ షఫాలీ వర్మ (16 బంతుల్లో 45; 9 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగిపోయారు. నిని వేసిన ఓవర్లో షఫాలీ వరుసగా 4, 4, 4, 4, 4, 6తో ఆధిపత్యం ప్రదర్శించింది. మరోవైపు శ్వేత తన దూకుడును తగ్గించకుండా దూసుకుపోయింది. గొంగడి త్రిష (15) తొందరగానే వెనుదిరిగినా... శ్వేత చివరి వరకు నిలబడటంతో భారత్‌కు గెలుపు సులువైంది. ఓపెనర్ శ్వేత 7 ఓవర్లలో కనీసం రెండు ఫోర్ల చొప్పున కొట్టడం విశేషం. ఇతర మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై, యూఏఈ ఆరు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై, శ్రీలంక ఏడు వికెట్ల తేడాతో అమెరికాపై గెలిచాయి.

క్లీన్‌స్వీప్ లక్ష్యంగా...

- మూడో వన్డే బరిలో భారత్
- నేడు శ్రీలంకతో చివరి పోరు
- మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్–1లో ప్రత్యక్ష ప్రసారం



తిరువనంతపురం: భారత్, శ్రీలంక మధ్య టి20 సిరీస్‌లోనైనా ఫలితం చివరి మ్యాచ్ వరకు ఆగాల్సి వచ్చింది. ఇప్పుడు వన్డే సిరీస్‌లో మాత్రం రెండో మ్యాచ్‌కే ఫలితం తేలిపోయింది. టీమిండియా 2–0తో సిరీస్ గెలుచుకోగా, చివరి పోరుకు ప్రాధాన్యత తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో నేడు జరిగే మూడో వన్డేలో భారత్, శ్రీలంక తలపడనున్నాయి. మరో విజయంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భారత్ భావిస్తుండగా, టి20ల తరహాలో కనీసం ఒక విజయంతోనైనా ముగించి పరువు నిలబెట్టుకోవాలని లంక కోరుకుంటోంది.

మార్పు ఉంటుందా...

'అవసరమైతే తర్వాతి మ్యాచ్‌లో మార్పులు చేస్తాం'... రెండో వన్డే ముగిసిన తర్వాత భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్య ఇది. సిరీస్ ఇప్పటికే చేతికందడంతో స్వల్ప మార్పులతో రిజర్వ్ ఆటగాళ్లను పరీక్షించాలనేది ఆలోచన. గత రెండు మ్యాచ్‌లలోనూ అవకాశం దక్కకుండా అర్‌ష్‌దీప్, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్ బెంచీపై వేచి చూస్తున్నారు. వీరిలో ఎవరిని ఆడిస్తారనేది చూడాలి. ముగ్గురికీ అవకాశం ఇవ్వాలనుకుంటే ఉమ్రాన్, రాహుల్, అక్షర్‌లను పక్కన పెట్టవచ్చు. మరోవైపు భుజం నొప్పితో గత మ్యాచ్‌కు దూరమైన చహల్ పూర్తిగా కోలుకున్నాడు. అతడిని ఆడిస్తారా లేక రెండో వన్డే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కుల్దీప్ యాదవ్‌ను కొనసాగిస్తారా అనేది ఆసక్తికరం. ఇతరత్రా భారత జట్టుకు ఎలాంటి సమస్యలు లేవు. అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లంతా ఫామ్‌లో ఉన్నారు. కాబట్టి ప్రధాన బృందంలో మార్పులు చేయాల్సిన అవసరం లేదు. వీరంతా తమ స్థాయికి తగినట్లు ఆడితే నిలువరించడం లంకకు చాలా కష్టమవుతుంది.

నిసాంక పునరాగమనం...

గత మ్యాచ్‌లో భారత బ్యాటింగ్‌ను కాస్త ఇబ్బంది పెట్టి మ్యాచ్‌ను హోరాహోరీగా మార్చగలిగినా... శ్రీలంక అసలు సమస్య బ్యాటింగ్‌లోనే ఉంది. ఆశించిన స్థాయిలో కీలక ఆటగాళ్లు ప్రదర్శన ఇవ్వకపోవడంతో పేలవ స్కోరుకే పరిమితమైన జట్టు ఏమీ చేయలేకపోయింది. అందరికంటే సీనియర్ కుశాల్ మెండిస్ మరింత బాధ్యతాయుతంగా ఆడి భారీ స్కోరు చేయాల్సి ఉంది. గాయంతో రెండో వన్డేకు దూరమైన నిసాంక తిరిగి జట్టులోకి వస్తున్నాడు. అతని స్థానంలో ఆడిన నువనిదు ఫెర్నాండో అరంగేట్ర మ్యాచ్‌లోనే అర్ధసెంచరీ సాధించడంతో పక్కన పెట్టలేని పరిస్థితి. దాంతో అసలంకను తప్పించవచ్చు. బౌలింగ్‌లో అంతంత మాత్రంగానే ఉన్న లంక భారత బ్యాటింగ్‌ను ఎంత వరకు నిలువరించగలదో చూడాలి.

సాకేత్ జోడీకి టైటిల్



విన్నర్స్ ట్రోఫీలతో యూకీ బాంబ్రీ, సాకేత్ మైనేని

నొంతాబురి (థాయ్‌లాండ్): గత ఏడాది ఏకంగా ఆరు ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్స్ సాధించి అదరగొట్టిన సాకేత్ మైనేని-యూకీ బాంబ్రీ (భారత్) జోడీ కొత్త ఏడాదిలో ఆడిన రెండో టోర్నీలోనే టైటిల్ సొంతం చేసుకుంది. శనివారం ముగిసిన బ్యాంకాక్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ ఢిల్లీకి చెందిన తన సహచరుడు యూకీ బాంబ్రీతో కలిసి విజేతగా నిలిచాడు. గంటా 50 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన ఫైనల్లో టాప్ సీడ్ సాకేత్-యూకీ జోడీ 2–6, 7–6 (9/7), 14–12తో 'సూపర్ టైబ్రేక్'లో క్రిస్టోఫర్ రుంగ్‌కాట్ (ఇండోనేసియా)–అకీరా సాంటిలాన్ (ఆస్ట్రేలియా) ద్వయంపై గెలిచింది. చాంపియన్‌గా నిలిచిన సాకేత్-యూకీ జోడీకి 4,645 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 3 లక్షల 77 వేలు)తోపాటు 75 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. తాజా టైటిల్‌తో ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాకేత్ తొమ్మిది స్థానాలు ఎగబాకి కెరీర్ బెస్ట్ 74వ ర్యాంక్‌కు, యూకీ ఐదు స్థానాలు పురోగతి సాధించి 90వ ర్యాంక్‌కు చేరుకుంటారు. తదుపరి సాకేత్-యూకీ జోడీ సోమవారం మొదలయ్యే ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో బరిలోకి దిగనుంది.

జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు



సాక్షి, హైదరాబాద్: భారత ఆర్చరీ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. కోల్‌కతాలో రెండు రోజులపాటు జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ట్రయల్స్‌లో విజయవాడకు చెందిన 26 ఏళ్ల జ్యోతి సురేఖ డబుల్ 50 మీటర్ల రౌండ్‌లో 1440 పాయింట్లకుగాను 1418 పాయింట్లు సాధించింది. తొలి రోజు 72 బాణాలు, రెండో రోజు మరో 72 బాణాలు ఉపయోగించారు. ఈ క్రమంలో గత ఏడాది ఆగస్టులో బ్రిటన్ ఆర్చర్ ఎల్లా గిబ్సన్ 1417 పాయింట్లతో నెలకొల్పిన ప్రపంచ రికార్డును జ్యోతి సురేఖ బద్దలు కొట్టింది. 24 మంది ఆర్చర్లు పాల్గొన్న సెలెక్షన్ ట్రయల్స్‌లో జ్యోతి సురేఖ టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఈ ట్రయల్స్ ద్వారా ఈ ఏడాది ప్రపంచకప్ టోర్నీలలో, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో, ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత జట్లను ఎంపిక చేస్తారు.

సాత్విక్-చిరాగ్ జోడీ ఓటమి



కౌలాలంపూర్: మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జోడీ సాత్విక్–చిరాగ్ 16–21, 21–11, 15–21తో ప్రపంచ 17వ ర్యాంక్ ద్వయం లియాంగ్ వె కెంగ్–వాంగ్ చాంగ్ (చైనా) చేతిలో ఓడిపోయింది. సెమీఫైనల్లో ఓడిన సాత్విక్–చిరాగ్ జోడీకి 17,500 డాలర్ల (రూ. 14 లక్షల 22 వేలు) ప్రైజ్‌మనీతో పాటు 8,400 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

నాదల్, జొకోవిచ్‌లపైనే దృష్టి

రేపటి నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ • ఉదయం గం. 5 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం





మెల్‌బోర్న్: కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించాలనే లక్ష్యంతో రాఫెల్ నాదల్ (స్పెయిన్)... అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నాదల్ పేరిట ఉన్న రికార్డును సమం చేయాలనే పట్టుదలతో నొవాక్ జొకోవిచ్... రేపటి నుంచి మొదలయ్యే టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బరిలోకి దిగనున్నారు. ప్రపంచ రెండో ర్యాంకర్ నాదల్ డిఫెండింగ్ చాంపియన్ హోదాలో సోమవారం జరిగే పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో బ్రిటన్‌కు చెందిన 40వ ర్యాంకర్ జాక్ డ్రేపర్‌తో ఆడనున్నాడు. మంగళవారం జరిగే తొలి రౌండ్‌లో ప్రపంచ 75వ ర్యాంకర్ రొబెర్టో బేనా (స్పెయిన్)తో జొకోవిచ్ తలపడతాడు. జొకోవిచ్ 21 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గగా అందులో 9 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్స్ ఉండటం విశేషం. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్న జొకోవిచ్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిస్తే మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంటాడు. నాదల్, జొకోవిచ్ కాకుండా ఏడో సీడ్ మెద్వెదేవ్ (రష్యా), రెండో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే), మూడో సీడ్ సిట్సిపాస్ (గ్రీస్) టైటిల్ ఫేవరెట్స్‌గా బరిలోకి దిగనున్నారు.

బెల్జియం భారీ విజయం



భువనేశ్వర్: పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ బెల్జియం జట్టు భారీ విజయంతో బోణీ కొట్టింది. పూల్ 'బి'లో భాగంగా దక్షిణ కొరియాతో శనివారం జరిగిన మ్యాచ్‌లో బెల్జియం 5–0తో గెలుపొందింది. బెల్జియం తరఫున హెండ్రిక్స్ (31వ ని.లో), కాసిన్స్ (43వ ని.లో), ఫ్లోరెంట్ (50వ ని.లో), సెబాస్టియన్ డాకియర్ (52వ ని.లో), ఆర్థర్ స్లూవెర్ (58వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. ఇతర మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ 3–1తో చిలీపై, నెదర్లాండ్స్ 4–0తో మలేసియాపై, జర్మనీ 3–0తో జపాన్‌పై విజయం సాధించాయి.

సినిమా

"ఓ హిట్ సినిమాను అందించడం కంటే నిర్మాతల బడ్జెట్‌లో సినిమాను తీయగలగడాన్ని దర్శకుల తొలి విజయంగా భావించాలి. 'వాల్తేరు వీరయ్య'ను దర్శకుడు బాబీ పక్కా ప్లానింగ్‌తో తీశాడు. ఔత్సాహిక దర్శకులకు ఈ సినిమా ఓ కేస్ స్టడీలా ఉపయోగపడుతుంది'' అని చిరంజీవి అన్నారు. చిరంజీవి హీరోగా, రవితేజ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. కొల్లి బాబీ (కే ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న రిలీజైంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన మెగా మాస్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్‌లో చిరంజీవి మాట్లాడుతూ– ''వాల్తేరు వీరయ్య' విజయం ఈ సినిమాకు పని చేసిన కార్మికులందరిదీ. రవితేజను నా తమ్ముడిలా భావిస్తాను. అందుకే తనతో యాక్ట్ చేసే

ఈ విజయం అందరిదీ

\- చిరంజీవి



● నవీన్, బాబీ, చిరంజీవి, చంద్రబోస్, రవితేజ, దేవిశ్రీ ప్రసాద్, రవిశంకర్

ప్పుడు గ్లిజరిన్ లేకపోయినా నాకు కన్నీళ్లు వస్తాయి'' అని అన్నారు. ''ఇంతకు ముందు అన్నయ్య చిరంజీవితో రెండు సినిమాలు చేశాను. ఇప్పుడు చేసిన 'వాల్తేరు వీరయ్య' చిత్రం స్పెషల్'' అన్నారు రవితేజ. ''చిరంజీవిగారు ఇచ్చిన ఫ్రీడమ్, నాపై ఉంచిన నమ్మకమే 'వాల్తేరు వీరయ్య' బాగా రావడానికి దోహదపడింది'' అన్నారు బాబీ. ''వాల్తేరు వీరయ్య'తో పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టాం. సినిమా టిక్కెట్ ధరల విషయంలో వెసులుబాటు కల్పించిన ఏపీ ప్రభుత్వానికి, ప్రీమియర్ షోస్‌కి సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు'' అన్నారు నిర్మాతలు నవీన్, రవి. కాగా 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు..' పాటకు 'బెస్ట్ ఒరిజినల్ స్కోర్' విభాగంలో అవార్డు వచ్చిన సందర్భంగా పాట రచయిత చంద్రబోస్‌ని సత్కరించారు.

ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ



● మారేష్ శివన్, సాయి సుధాకర్, రాఘవేంద్ర రావు

దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'అలా.. నిన్ను చేరి'. మారేష్ శివన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ, కొమ్మాలపాటి సాయిసుధాకర్ నిర్మిస్తున్న చిత్రం ఇది. సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను దర్శకుడు రాఘవేంద్ర రావు విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ''హీరో దినేష్ తేజ్ రెండు గెటప్స్‌లో కనిపిస్తారు. ఎమోషన్స్‌తో పాటు ఈ తరం ప్రేక్షకులను అలరించే ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: సుభాష్ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కర్నాటి రాంబాబు.

మంచి చేస్తే మంచే జరుగుతుంది

\- హన్సిక

పెళ్లయ్యాక వచ్చిన తొలి పండగ సంక్రాంతి సంబరాల్లో ఉన్న హన్సిక తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 4న వ్యాపారవేత్త సోహైల్ కతూరియాతో హన్సిక వివాహం జరిగింది. పెళ్లి తర్వాత షూటింగ్స్‌కి కాస్త బ్రేక్ ఇచ్చారామె. ఇక సంక్రాంతి సంబరాల గురించి హన్సిక ఈ విధంగా చెప్పారు.



● హన్సిక, సోహైల్

సంక్రాంతి మనందరికీ పెద్ద పండగ. మాకు నార్త్‌లో అయితే 13 నుంచి 16వ తేదీ వరకూ పండగ చేసుకుంటాం. శుక్రవారం లోరీ (భోగి పండగ) జరుపుకున్నాం. లోరీ అంటే మాకు నువ్వుల లడ్డు తప్పనిసరి. హల్వా కూడా చేస్తాం. మా అత్తగారింట్లో సంప్రదాయాలు బాగా పాటిస్తారు. కోడలు హల్వా చేయడం ఆనవాయితీ. సో.. లోరీకి నేనే హల్వా తయారు చేశాను. ఇంకా వేరుశెనగ పప్పుతో బర్ఫీ చేస్తాం. లోరీ మంటలో మరమరాలు, పేలాలు వంటివన్నీ వేస్తాం. అగ్నికి చెడు ఆహుతైపోవాలని, రానున్న రోజులన్నీ బాగుండాలని కోరుకుంటూ, మంట చుట్టూ తిరుగుతాం.

పుట్టిల్లు.. అత్తిల్లు ఒకేచోటే...

సంక్రాంతి సందర్భంగా మా అత్తగారు మా పుట్టింటివాళ్లని ఆహ్వానించారు. లోరీ రోజు మా అమ్మవాళ్లు వచ్చారు. పండగ పనులకు అమ్మ సాయం చేశారు. ఆ రోజంతా ఉండి, ఎంజాయ్ చేసి వెళ్లారు. పుట్టిల్లు, అత్తిల్లు ఒకేచోట.. అంటే ముంబైలోనే కావడం ఆనందంగా ఉంది. ఎప్పుడు అనుకుంటే అప్పుడు, ఇలా పండగలప్పుడు కలుసుకునే వీలుంటుంది.



● తల్లి, సోదరుడితో...

గ్రాండ్‌గా పండగ

లోరీని ఘనంగా జరిపినట్లే మిగతా మూడురోజుల పండగను కూడా గ్రాండ్‌గా ప్లాన్ చేశాం. నిష్ఠగా పూజలు చేయడం, పిండి వంటలు చేయడం.. అన్నింటినీ చాలా జాగ్రత్తగా చేస్తున్నాం. ఇక పండగ అంటే ఇతరులను కూడా సంతోషపెట్టాలన్నది నా అభిప్రాయం. నా చిన్నప్పుడే మా అమ్మగారు నాకీ విషయం చెప్పి, ఇతరులకు సహాయపడేలా చేస్తుంటారు.

పిల్లలకు కొత్త బట్టలు కొన్నాం

'మనం మంచి చేస్తే మనకు మంచి జరుగుతుంది' అని మా అమ్మ అంటుంటారు. అందుకే టీనేజ్‌లో నేను హీరోయిన్ అయ్యాక కొంతమంది పిల్లలను దత్తత తీసుకునేలా చేశారు, ఇప్పుడు మేం మొత్తం 31 మంది పిల్లల ఆలనా పాలనా చూస్తున్నాం. సంక్రాంతి సందర్భంగా పిల్లలందరికీ కొత్త బట్టలు కొన్నాం. స్వీట్లు పంచి పెట్టాం. పిల్లల ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఆ ఆనందం తాలూకు ఆశీర్వాదాలు మనకు అందుతాయి. ఆ దేవుడి ఆశీర్వాదం ఉండటంవల్లే నా జీవితం సాఫీగా సాగిపోతోంది.



● అత్తింటివారితో హన్సిక

ఈ 20 నుంచి ఫుల్ బిజీ

పెళ్లయ్యాక ప్రొఫెషనల్ లైఫ్‌కి కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చాను. ఈ మధ్యే యాడ్ షూట్స్‌లో పాల్గొన్నాను. ఇక ఈ నెల 20న నుంచి గ్యాప్ లేకుండా షూటింగ్ చేయబోతున్నాను. దాదాపు ఏడు సినిమాలు కమిట్ అయ్యాను. రెండు వెబ్ సిరీస్‌లు ఉన్నాయి. వీటితో బిజీ అయిపోతాను కాబట్టి ఈ పండగను వీలైనంత ప్రశాంతంగా జరుపుకుంటున్నాను. మరోవైపు మా ఆయన కూడా తన బిజినెస్ పనులతో బిజీ అయిపోతారు. ప్రొఫెషనల్, పర్సనల్ లైఫ్‌ని జాగ్రత్తగా బ్యాలెన్స్ చేసుకోవాలని ఇద్దరం మాట్లాడుకున్నాం. మరోసారి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఆ దేవుడి దయ వల్ల అందరి జీవితాలూ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

వేసవిలో రామబాణం



● గోపీచంద్

'లక్ష్యం' (2007), 'లౌక్యం' (2014) చిత్రాల తర్వాత హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూడో చిత్రానికి 'రామబాణం' టైటిల్‌ను ఖరారు చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను శనివారం ప్రకటించారు. డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, ఖుష్బూ కీలక పాత్రలు చేస్తున్నారు. ఇందులో గోపీచంద్‌కు అన్నా వదిన పాత్రల్లో జగపతిబాబు, ఖుష్బూ కనిపిస్తారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈ సినిమాను నిర్మిస్తున్నారు. గోపీచంద్ కెరీర్‌లో 30వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉంది. ''బాలకృష్ణగారు మా సినిమా టైటిల్‌ను ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు సామాజిక సందేశం కూడా మిళితమై ఉన్న బలమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ ఏడాది వేసవిలో ఈ సినిమాను రిలీజ్ చేసేలా సన్నాహాలు చేస్తున్నాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు కథ: భూపతి రాజా, కెమెరా: వెట్రి పళనిస్వామి, సంగీతం: మిక్కీ జే మేయర్.

థ్రిల్లింగ్ సుందరి



● పూర్ణ

జయప్రద, పూర్ణ, సాక్షి చౌదరి ప్రధాన తారాగణంగా రూపొందిన చిత్రం 'సువర్ణ సుందరి'. చరిత్ర భవిష్యత్తును వెంటాడుతుంది అనేది ట్యాగ్‌లైన్. మాదారపు సురేంద్ర దర్శకత్వంలో ఎమ్.ఎల్. లక్ష్మి నిర్మించిన ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ మూవీ ఫిబ్రవరి 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సురేంద్ర మాట్లాడుతూ – ''గతానికి భవిష్యత్తుకు మధ్య వారధిలా జయప్రదగారి పాత్ర ఉంటుంది. కరోనా పరిస్థితుల కారణంగా సినిమా లేట్‌గా విడుదలవుతోంది. విజువల్ పరంగా కావొచ్చు, కంటెంట్ పరంగా కావొచ్చు.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చే చిత్రం ఇది'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, సహనిర్మాత: శ్రీకాంత్ పండుగుల.

వార్‌లో సప్తమి



● సప్తమి గౌడ

'ది కశ్మీరీ ఫైల్స్' వంటి సూపర్‌హిట్ ఫిల్మ్ తర్వాత దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ది వ్యాక్సిన్ వార్'. కోవిడ్ 19 పరిస్థితులు, దేశంలోని వ్యాక్సిన్ డ్రిల్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ సినిమాలో కన్నడ హిట్ 'కాంతార' ఫేమ్ హీరోయిన్ సప్తమి గౌడ జాయిన్ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సినిమా ఫైనల్ షెడ్యూల్ చిత్రీకరణలో సప్తమి పాల్గొంటున్నారు. ఐయామ్ బుద్ధ ప్రొడక్షన్స్ పతాకంపై 'వ్యాక్సిన్ వార్' సినిమాను నిర్మిస్తుండటంతో పాటు ఇందులో నటిస్తున్నారు పల్లవీ జోషి. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దూ, హిందీ, ఇంగ్లిష్, గుజరాతీ, పంజాబీ, భోజ్‌పురి, మరాఠీ, అస్సామీ భాషలతో సహా ఈ సినిమాను మరికొన్ని భాషల్లో విడుదల చేయనున్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)
Editor: V. Murali, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.